తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 04 మార్చి 2025 | పేజీలు-18

## జోరుగా దాబా హోటల్‌లలో మద్యం విక్రయాలు...





# 3 లక్షల కోట్లతో బడ్జెట్

**బడ్జెట్ రూపకల్పనపై ప్రభుత్వం ఫోకస్**

**ఇప్పటికే ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క శాఖల వారీగా సమావేశాలు**

హైదరాబాద్

ఈనెల 3వ వారంలో తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బడ్జెట్ రూపకల్పనపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇప్పటికే ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క శాఖల వారీగా సమావేశాలు నిర్వహించి.. ప్రతిపాదనలు స్వీకరించారు. ఏ శాఖలో ఎలాంటి పథకాలు ఉన్నాయి.. నిధులు ఎంత అవసరం.. వంటి అంశాలపై ఓ అంచనాకు వచ్చారు.ఈసారి రాబడులపై భారీ ఆశలు ఉన్నాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. అదే సమయంలో ఆదాయ లోటు వస్తే పరిస్థితి ఏంటనే అంశంపై చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అనుకున్నంత మేర ఆదాయం రాలేదు. దీంతో వచ్చే ఏడాదికి సంబంధించి అంచనాలపై ప్రభుత్వం తర్జనభర్జన పడుతోంది.2024?25 ఆర్థిక సంవత్సరంలో రూ.2.91 లక్షల కోట్లతో తెలంగాణ బడ్జెట్ను ప్రవేశపెట్టారు. ఈసారి రూ.3 లక్షల కోట్ల పైనే ఉండొచ్చని తెలుస్తోంది. ఈ వారంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అటు ఏపీ బడ్జెట్‌ను రూ.3.22 లక్షల కోట్లతో ప్రవేశపెట్టింది కూటమి ప్రభుత్వం. దాదాపు తెలంగాణ బడ్జెట్ కూడా అదే స్థాయిలో ఉండొచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా ఆశించిన స్థాయిలో రాలేదు. దాదాపు రూ.13 వేల కోట్లు సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీముల నుంచి రావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు రూ.6 వేల కోట్లు కూడా రాలేదని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలపై పన్నుల భారం వేయకుండా.. ఆదాయం పెంచుకునే మార్గాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది.నాన్ టాక్స్ రెవెన్యూ పెంచుకునేందుకు ప్రభుత్వం తాజాగా.. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేసింది. దీని ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవాలని భావిస్తోంది. అటు కేంద్రం నుంచి కేవలం పన్నుల - మిగతా2లో

## రాంపూర్‌లో కబ్జా దారుల నుండి 12-20ఎకరాలు స్వాధీనం



## చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు

రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి

ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు.

రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి.

యాసంగి సాగు నీటి సరఫరా,గురుకులాల సందర్శన పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్



## 3 లక్షల కోట్లతో బడ్జెట్

**-మొదటిపేజీ తరువాయి**

వాటా, ప్రాయోజిత పథకాల నిధులు, ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు తప్ప వేరే అవకాశం కనిపించడం లేదు. మరోవైపు కేంద్రం కూడా ఈసారి బడ్జెట్‌ను గతం కంటే రూ.2.5 లక్షల కోట్లు మాత్రమే పెంచింది. ఈ నేపథ్యంలో తెలంగాణ బడ్జెట్ ఎలా ఉండబోతోందనే ఆసక్తి నెలకొంది.

## ఐదంతస్తుల లోపు భవనాల నిర్మాణాల అనుమతులకు స్వీయ ధృవీకరణ పత్రం చాలు

**అమరావతి :** భవన నిర్మాణదారులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది...ఇకపై 18 మీటర్ల లోపు లేదా ఐదంతస్తుల లోపు భవనాల నిర్మాణాల అనుమతులకు స్వీయ ధృవీకరణ పత్రం ఇస్తే సరిపోతుంది...టౌన్ ప్లానింగ్ అధికారుల నుంచి ఎలాంటి అనుమతి అవసరం లేకుండానే భవన నిర్మాణాలకు పర్మిషన్ వచ్చేస్తుంది...కాకపోతే భవన యజమానులు రిజిస్టర్డ్ ఎల్ టీపీలు,ఇంజినీర్లు లేదా ఆర్కిటెక్ట్ ల సమక్షంలో సరైన పత్రాలు సమర్పించి స్వీయ ధృవీకరణ(అఫిడవిట్)ఇవ్వాల్సి ఉంటుంది...దీనికి సంబంధించి గత నెలలోనే భవన నిర్మాణ అనుమతులకు కొత్త విధానం అమల్లోకి తీసుకొస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటికీ సాంకేతిక కారణాలతో జాప్యం జరిగింది...భవన నిర్మాణాల అనుమతుల ప్రక్రియను త్వరితగతిన జారీ చేసేలా ఈ కొత్త విధానాన్ని సర్కార్ అందుబాటులోకి తీసుకొచ్చింది...సెల్ఫ్ సర్టిఫికేషన్ ద్వారా నిర్మాణాలకు అనుమతులిచ్చేందుకు అవసరమైన సాఫ్ట్ వేర్ ను ంఖఆఖఓూ పోర్టల్ లోకి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు మంత్రి నారాయణ తెలిపారు.ఈ విధానం ఆమోదం పొందిన లేఅవుట్లు,గ్రామ కంఠం,సర్కులేషన్ ప్లాన్లు ఉన్న ప్రాంతాలు,1985 కు ముందు నిర్మించిన భవనాల పునర్మిణానానికి ఉపయోగపడుతుందని మంత్రి చెప్పారు.

## మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

**రాజన్నసిరిసిల్ల :** కేసుల విచారణ నివేదికలను పటిష్ఠంగా రూపొందించడంలో రైటర్ల పాత్ర కీలకం రెండవ దశ శిక్షణలో భాగంగా నూతన కానిస్టేబుళ్లకు 15 రోజుల రైటర్ శిక్షణ. జిల్లాలో వివిద పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న నూతన కానిస్టేబుళ్లకు రెడవ దశ రైటర్స్ శిక్షణలో భాగంగా 15 రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నమోదు అయిన ప్రతి కేసులలో పిర్యాదు స్వీకరణ, కేసు నమోదు, ఇన్వెస్టిగేషన్,ఛార్జ్ షీట్ వరకు ఏ విధంగా చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడికరించాలి,నేర స్థలంలో సాక్ష్యాలు ఎలా సేకరించాలి, పంచనామా ఎలా చేయాలి, మొదలగు అంశాలపై శిక్షణా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ. నేర చేదనలో సాక్షదారాలు సేకరించడం, కేసుల విచారణ నివేదికలను పటిష్ఠంగా రూపొందించడం వల్ల నేర నిరూపణ జరిగి నిందితులకు శిక్షలు పడే విధంగా చేయవచ్చున్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నూతన కానిస్టేబుళ్లు వృత్తి నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటు విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న నూతన కానిస్టేబుళ్లకు 15 రోజుల రైటర్ శిక్షణలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో కొత్త చట్టాలు, వివిధ నేరస్థలలు సందర్శించిన సమయంలో సాక్షాదారలు ఏ విధముగా సేకరించాలి, శవ పంచనామా ఎలా చేయాలి, నేర స్థలంలో ఏ ఏ వస్తువులు స్వాధీన చేసుకోవాలి,నేర స్థలంలో ఏ ఏ విషయాలు గమనించాలి, సాక్షుల వాంగ్మూలం ఏవిధంగా నమోదు చేయాలి,ఫోరెన్సిక్ లైబరేటరీకి ఎం ఎం పంపించాలి అనే అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎస్పి వెంట ఇన్స్పెక్టర్ మధుకర్ సిబ్బంది ఉన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందెలా పటిష్ట చర్యలు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చ్03:చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు సరఫరా అందెలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా , నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ.... యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు.

భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్ధవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు.

యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, అన్నారు సిద్ధిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు.ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2, నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు.ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునెలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు.సాగు నీరు సరఫరా, పంటల పరిస్థితుల పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించాలని, రైతులు ఆందోళనకు గురికాకుండా సమృద్ధిగా సాగు నీటి సరఫరా అవుతుందని భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు.రాబోయే 10 రోజులపాటు వ్యవసాయ శాఖ అధికారులు ఫీల్డ్ లెవెల్ లో రైతులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అన్నారు. సాగు నీరు ఇబ్బందులు ఏర్పడే జిల్లాలలో మండలాల వారీగా తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని అన్నారు.రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సిఎస్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ... జిల్లాలోని గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేస్తున్నామని, విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలిస్తున్నామనీ, నిత్యం ఫుడ్ సేఫ్టీ కమిటీల పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. అలాగే విద్యార్థినీ విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగిందన్నారు. వసతి గృహాలు, గురుకులాలలో మెరుగైన వసతి కల్పనను మంజూరైన నిధులను ప్రాధాన్యత క్రమంలో వినియోగించెందుకు ప్రణాళికను రూపొంది%శీ%స్తున్నట్లు కలెక్టర్ సీ ఎస్ శాంతి కుమారి కి వివరించారు.ఈ సమావేశంలో ఆర్డిఓ రామచందర్ నాయక్,నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారి శ్రీధర్, విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్, జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి జాన్ సుధాకర్,సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుగు 43 కేంద్రాల వద్ద

**163 బిఎన్ ఎస్ ఎస్ 2023 సెక్షన్ అమలు**

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

**సిద్దిపేట :** సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ 5-03-2025 నుండి 25-03-2025 వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సిద్దిపేట్ జిల్లాలో వున్న 43, పరీక్ష కేంద్రల వద్ద 163 బిఎన్ ఎస్ ఎస్, 2023 సెక్షన్ విదించనైనది, తేది 5-03-2025 నుండి 25-03-2025 వరకు ఉదయం 7:00 నుండి మధ్యాహ్నం 2:00 గం: వరకు అమల్లో ఉంటుంది. మరియు పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, మరియు పోలీస్ స్టేషన్ ల నుండి పరిక్ష పత్రం పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని, పరిక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కమిషనర్ సూచించారు.

## ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు.

**జీవితంలో బ్రతకాలని ఆశ .....కానీ ఆర్థిక స్థోమత లేదు.**

**నయం కానీ వైద్యం.**

**చాగలమర్రి :** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు మానవత్వం చాటుకొని అనాధ గా మారిన యువకుడిని నగళ్లపాడు లోని నిరాశ్రయుల వసతి గృహంలో చోటు కల్పించారు. వల్లంకొండు సాయి సుదర్శన్ మాట్లాడుతూ చాగలమర్రి మండలం కొత్తపల్లె గ్రామానికి చెందిన సంగటి సంజీవ రెడ్డి తన తల్లిని కోల్పోవడంతో అనాదగ మారి ఆరోగ్యం క్షీనించడంతో ఆర్థిక స్థోమత లేక ఆళ్ళగడ్డ బస్టాండ్ సమీపంలో కనిపిస్తే వల్లంకొండు సాయి దయార్ధ హృదయాలతో తనకు చోటు కలిపించాడు.ఎవరైన దాతలు ఆరోగ్యం పరంగా , ఆర్థికంగా సహాయం చేయాలి అనుకున్నవారు ఈ నంబర్ కు ఫోన్ పే చేయగలరని మనవి 9948340319.ప్రస్తుతానికి తనకు అవసరమయ్యే సామగ్రి కూడా ఎవరైన స్పందించి దాత రూపంగా సహాయం చేయాలని ఆయన కోరారు.

## మంత్రి లోకేష్‌ను కలసిన మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకట రాముడు

**తుగ్గలి :** ఉమ్మడి జిల్లాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను మంత్రాలయం నందు ఆదివారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ తో బత్తిన వెంకటరాముడు మాట్లాడుతూ పత్తికొండ ను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయాలని,అదేవిధంగా పత్తికొండ నియోజకవర్గానికి హంద్రీనీవా ద్వారా ప్రజలకు త్రాగు మరియు సాగునీరు అందించాలని కోరినట్లు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు తెలియజేశారు.అదేవిధంగా పత్తికొండ నియోజకవర్గానికి కంపెనీలను తీసుకొచ్చి యువతను ఆదుకోవాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను

# రాంపూర్‌లో కబ్జా దారుల నుండి 12-20ఎకరాలు స్వాధీనం

**- హెచ్చరిక బోర్డులు పెట్టించిన ఆర్ ఐ**

కొల్చారం (ప్రజాజ్యోతి)

ప్రభుత్వ భూమిని కొందరు ఎలాంటి ధృవపత్రాలు లేకుండా అక్రమంగా కబ్జా చేసిన భూమిని పరిశీలించి మండల రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమిగా గుర్తించి హెచ్చరిక బోర్డులను పెట్టారు. సోమవారం నాడు మండలం పరిధిలో నీ రాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో 373 సర్వేనెంబర్లో కొంత మంది అక్ర మార్కులు ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకున్న విషయం తెలిసిన కొల్చారం మండల రెవెన్యూ అధికారులు కబ్జాకు గురైన తేనెల కుంట 4- 20 ఎకరాలు, కప్పలకుంట 4-00 ఎకరాలు ప్రభుత్వ స్థలం 4 -00 ఎకరాలు మొత్తం 12 -20 ఎకరాలు అక్రమణకు గురైన భూమిని రెవిన్యూ అధికారులు, పోలీసుల సహకారంతో స్వాధీనం చేసుకున్నారు. అట్టి భూమిలోకి ఎవరు వెళ్లినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని



రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ హెచ్చరించారు. వెంటనే రెవిన్యూ సిబ్బందితో ప్రభుత్వ భూమిగా తెలిపే హెచ్చరిక బోర్డును పెట్టారు. ఈ కార్యక్రమంలోరెవిన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది కానిస్టేబుల్ కిరణ్ కుమార్ రాంపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా దాబా హోటల్‌లలో మద్యం విక్రయాలు...

**- సంబంధిత అధికారుల నిర్లక్ష్యమే కారణం అంటున్న ప్రజలు**

**- ఎక్సైజ్ అధికారుల పనితీరు మార్చుకోవాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు**

మనోహరాబాద్, మార్చ్ 03 ( ప్రజా జ్యోతి)

మనోహరాబాద్ మండలంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న దాబా హోటలలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్న సంబంధిత అధికారులుపట్టించుకోకపోవడం శోచనీయమని ప్రజలు వాపోతున్నారు. హైదరాబాద్ నుంచి 44వ జాతీయ అర్హత నాగపూర్ వరకు పెళ్లి రహదారిలో యాదవ్ మద్యం అమ్మకాలు జరుగుతుంటే సంబంధిత అధికారులు పట్టించుకోకుండా అందిన కాడికి దోచుకొని దాబా హోటల్‌లలో మద్యం అమ్మకాలు జరుపుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం. నాగపూర్ మహారాష్ట్ర గుజరాత్ వెళ్లే లారీ డ్రైవర్లకు



అడ్డగోలు రేట్లతో అమ్మకాలు జరుగుతున్న దాబా హోటల్ నిర్వాహకుల పై ఇప్పటివరకు ఫుడ్ ఇన్స్పెక్టర్లు జాడా లేదు ఎక్సైజ్ అధికారులు ఫోన్ లిఫ్ట్ చేయకుండా తమకు తోచింది అందిన కాడికి దోచుకొని మౌనం పాటిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రాత్రి 12 గంటల వరకు తాబా హోటల్ నిర్వాహకులు మద్యం అమ్మకాలు జరుపుతున్నారని భూ కబ్జాదారులతో పాటు పలువురి సెటిల్మెంట్ దందాలు కొనసాగుతున్న అని పలువురు విమర్శిస్తున్నారు.

# పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలి

**- పాత జిఓ ల స్థానంలో కొత్త జీవోలు ఇవ్వాలి**

**- సీఐటీయూ క్లస్టర్ కన్వీనర్ ఎస్. మహిపాల్**

జహీరాబాద్, మార్చ్ 03( ప్రజా జ్యోతి న్యూస్ )

రాష్ట్రంలో అమలు అవుతున్న కనీస వేతనాలు పెరుగుతున్న ధరలతో సరిపోక కార్మికులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణ మే పెరిగిన ధరలకు అనుగుణంగా కనీసం 26,000 ఇవ్వాలని సిఐటియు జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సిఐటియు ఆధ్వర్యం లో కనీస వెతనాల క్యాంపెయిన్ కి సంబంధించిన కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరల కనుగుణంగా కనీస వేతనం సరిపోక పెద్ద ఎత్తున కార్మికులు ఇబ్బందు లకు గురవుతున్న కార్మికులు కనీస వేతనాలు పెంచకవడం సరైనది కాదని, కార్మికుల కనీస వేతనాలు పెంచకుండా పెట్టుబడిదారులకు పారిశ్రామిక వేత్తలకు, యజమానులకు మాత్రం మేలు చేయడం సరైన పద్ధతి కాదని కార్మికులు ఉత్పత్తి చేస్తే ఉత్పత్తి జరుగుతుందని కార్మికులను కాదని పెద్దల కోసం పనిచేయడం సరైనది కాదని అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో ఒకటో



తారీకు నుంచి ఏడో తారీఖు వరకు పెద్ద ఎత్తున కర్మికులను సమీక రించి ఆందోళనలను చేస్తామని అన్నారు. ఈ నెల 7వరకు జరిగే కార్యక్రమాల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం పెంచ కుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మహేంద్ర యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, ఆల్వ యూనియన్ జనరల్ సెక్రెటరీ రవి, మహీంద్రా ట్రాక్టర్స్ వైస్ ప్రెసిడెంట్ వంశీ, నాయకులు నరేష్ మహేష్ విజయ్ సూరి ఉమా మహేశ్వరరావు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూరి స్థాయిలో రుణమాఫీ చేయాలి

**- చౌదాపూర్,మండల బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎరుకలి కృష్ణయ్య..**

చౌదాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 03 :

ఎన్నికల హామీలు భాగంగా కాంగ్రెస్ పార్టీ తమ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడంతో ప్రభుత్వం ఘోరంగా విఫల మైంది. బిఆర్ఎస్ పార్టీ చౌదాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎరుకలి కృష్ణయ్య విలేకర్ల సమావేశంలో మాట్లాడుత పదిహేను నెలలు గడిచిన రైతుల కన్నీళ్లు తాగడం లేదు. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకులు అడుగుతున్న ప్రశ్నలకు తట్టుకోలేక రైతు రుణమాఫీ పూర్తిస్థాయి చేయాలని అన్ని శాఖలు ఆధీనంలో పెట్టుకొని మంత్రులను తూతూ మంత్రంగా చెప్పుకోవడం ఆశపడదంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల ఇచ్చిన హామీలను నెరవేరాలని డిమాండ్ చేస్తున్నారు.




# అంగన్వాడి కేంద్రంలో గుడ్ల కరువు

**- జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు**

ప్రజా జ్యోతి రేగోడ్:

మండల పరిధిలోని మర్పల్లి లోని అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మహిళలకు పిల్లలకు గుడ్లను ఇవ్వడం లేదు ఎందుకని అంగన్వాడి టీచర్లను ప్రజలు ప్రశ్నిస్తే కొందరికే వచ్చినయ్ ఇంకా కొందరికి రాలేవు అని ఇష్టానుసారంగా మాట్లాడు తున్నారని వీరి పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

# సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ విగ్రహాన్ని ధ్వసం చేసినా వారిని కఠినంగా శిక్షించాలి

**- గిరిజనులు ఆత్మగౌరాన్ని దెబ్బతీసేలా చేయద్దు పోలీస్ కమిషనర్ నిర్లక్ష్యం వహించవద్దు**

**- గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ నాయక్**



రేగోడ్ :-

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని లోయపల్లిలో సేవాలాల్ మహ రాజ్ విగ్రహాన్ని ధ్వసం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి అని డిమాండ్ చేస్తూ అదే విదంగా వారి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి ధృశ్యం చేసిన విగ్రహాలను యధావిధిగా ప్రతిష్టాపన చేయాలి లేనిపక్షంలో తండా నుండి రాష్ట్ర స్థాయి వరకు భారీ ఎత్తున రాస్తారోకోలు చేస్తాము గిరిజనుల పైన జరుగుతున్న అరాచకాలు దాడులు గిరిజనులలో ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ఈ కార్యక్రమంలో మాజీ పిఎసి డైరెక్టర్ టిక్యా నాయక్, రాజు నాయక్ ,రెఖ్య నాయక్ ,శ్రీను నాయక్ తదితరుల పాల్గొన్నారు.

# కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న నరేష్ బాబు దంపతులు

**-భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**



రాయపోల్ మార్చి3 ప్రజాజ్యోతి

కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని భద్రాచల రామయ్య కళ్యాణానికి మేము సిద్ధం అంటూ రామనామ స్మరణ గంటపాటు చేస్తూ గోటితో వడ్లను ఒలిచి రామభక్తిని చాటుకున్నాదు సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు దంపతులు. వడ్లను ఒలిచి తలంబ్రాలుగా మార్చి సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గారికి తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ మన చేతులతో ఒలిచి అందించే తలంబ్రాలు సాక్షాత్తు భద్రాచల సీతారాముల కళ్యాణానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఈ గోటి తలంబ్రాలలో పాల్గొనాలన్నారు. గ్రామ, గ్రామాన పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు.

## సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన నర్సారెడ్డి



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక, కుకునూరుపల్లి :**

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సోమవారం లకుడారం, మాత్‌పల్లి, మేదినిపూర్ గ్రామాల్లో సీసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 లక్షల ఎన్ఆర్జిఎస్ నిధుల ద్వారాఆయా గ్రామాల్లో సీసీ రోడ్లు వేస్తున్నట్లు, సిసి రోడ్లు లేని ఎస్సీ వార్డుల్లో త్వరలో ఎస్సీ కోటాలో నిధులు మంజూరు చేసి సిసి రోడ్లు వేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వల్లే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని, పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూమ్ రెడ్డి, కుకునూరు పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య, మాజీ సర్పంచ్ మిట్టపల్లి ఋషి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డేమైనా రవీందర్, మల్లేష్, రాజలింగం, రమేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఇండ్ల కనకయ్య, వెంకట్, బొబ్బాయిపల్లి మహేందర్ రెడ్డి, మాతపల్లి కిష్టారెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ మరణం చాలా బాధాకరం

**-మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి**



**తొగుట మార్చ్ 03 (ప్రజా జ్యోతి ) :**

మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన బెజ్జనమైన కనకయ్య భార్య పోచమ్మ (35) ఆకస్మిక మరణం కలిచి వేసిందని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.. సోమవారం ఉదయం పోచమ్మ మరణించగా ఆమె పార్థీవ దేహానికి నివాళి అర్పించి కుటుంబకులను పరామర్శించారు.. తనవంతుగా ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో తెలంగాణ ప్రైవేట్ఉద్యోగుల సంగం siddipeta జిల్లా అధ్యక్షులు పాగాల రాజిరెడ్డి.మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, రైతుబందు మాజీ అధ్యక్షులు బండారు స్వామి గౌడ్, నాయకులు పిట్ల వెంకటయ్య, బెజ్జనమైన శ్రీనివాస్, నర్సింలు, ఈదుగల్ల పర్శరాములు, ఎంగలి నరేందర్, రాంబాబు, ఎర్రోళ్ల చంద్రం, పులిగారి లక్ష్మణ్, గణేష్, కనకయ్య తదితరులు ఉన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభుత్వ పాఠశాలలో సమర్థవంతంగా అమలు





**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ( ప్రజాజ్యోతి )03**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం విద్యాశాఖ ఆధ్వర్యంలో. జిల్లాలో పగడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్వేర్ రూపొందించిన బెంగళూరు బృందంతో కలెక్టర్ సమా వేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రభుత్వ పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు క్షేత్ర స్థాయిలో బెంగళూరు బృందం పర్యటించి ఈ కార్యక్రమంలో సాఫ్ట్వేర్‌లో సమస్యలను నివృత్తికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంగ్లీష్ , తెలుగు సబ్జెక్టులలో నెలకొన్న సమస్యల గురించి కలెక్టర్ సాఫ్ట్వేర్ రూపొందించిన బృందానికి వివరించగా సమస్యలను నివృత్తి చేసి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్వేర్ రూపొందించిన బృందం సభ్యులు అనంతి ఆకాష్, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ( ప్రజాజ్యోతి )03 మార్చి-2025,**

పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ మాచారం ,రాంపూర్ ఏరియాలో గల వనదుర్గ ప్రాజెక్ట్ నుండి పొలాలకు సాగునీరు అందించే ఎం ఏన్ .కెనాల్ కాలువను మరియు దానికి సంబంధించిన పిల్లకాలుల ద్వారా పంట పొలాలకు అందించే సాగు నీరును సంబంధిత ఇరిగేషన్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు పరిధిలో పంటలు ఎండిపోకుండా ఉండేందుకు నీటి సరఫరా సమర్థవంతంగా అమలు చేసేందుకు నీటి పారుదల శాఖాధికారులు చర్యలు చేపట్టారని చెప్పారు. ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వల ఆధారంగా సాగు నీటిని పొదుపుగా వాడుకునేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నారని వివరించారు. సింగూర్ ప్రాజెక్ట్ నుండి 4.06 టీ.ఎం.సీ సాగునీరు వనదుర్గ ప్రాజెక్ట్ కు అలికేషన్ ఉన్నదని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో 21 వేల 625 ఎకరాలకు సాగు నీరు సరఫరా చేయాల్సి ఉందని వెల్లడించారు. జనవరి 15 నుండి ఏప్రిల్-చివరి వరకు సాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అంతరాయం లేకుండా పటిష్ట ప్రణాళికతో పది విడుదలలో సాగునీరు సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 4 విడతల్లో సరఫరా చేయడం జరిగిందని, చెప్పారు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే బాధ్యత నిర్వహించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాసరావు, ఏఈ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలు లేని దరఖాస్తు లను వెంటనే పరిష్కరించాలి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ (ప్రజాజ్యోతి )మార్చి 3**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో ఎల్ ఆర్ ఎస్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని మున్సిపల్ మరియు గ్రామ పంచాయతీ ప్రాంతాలలో దరఖాస్తు చేసుకున్న ఎల్ ఆర్ ఎస్ లను క్షేత్ర స్థాయిలో ప్రత్యేక బృందాలు పరిశీలించి, ఎటువంటి సమస్యలు లేని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి. నీటి పారుదల శాఖ ఎఫ్ టీ ఎల్ , రెవెన్యూ ప్రభుత్వ భూమి చెరువు శికం, దేవాదాయ నాల మొదలైన వాటిని తనిఖీ చేయాలి, డాక్యుమెంటేషన్ తయారీ పరంగా మున్సిపల్ పంచాయతీ సిబ్బంది తనిఖీ చేయాలి. ఉమ్మడి సర్వే బృందం దరఖాస్తుదారులకు ముందుగానే సమాచారం ఇచ్చి, వివరాలు మరియు వాస్తవాలను తెలుసుకోవడానికి మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. డిఆర్ఓ భుజంగరావు, మెదక్ అర్డీఓ రమాదేవి, డీపీవో యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్, అధికారులు ఎంపీవో మరియు సంబంధిత సిబ్బంది ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి

- దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యుల పదవి ప్రమాణ స్వీకార మహోత్సవం
- కిష్టమ్మ గుడి తండాలో ఉన్న కృష్ణుడి అభివృద్ధికి కృషి
- పాంబండ ఆలయ అభివృద్ధి 80 కోట్లు త్వరలోనే మంజూరు
- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు టెంపుల్ టూరిజం పై ప్రణాళిక

**పరిగి, మార్చి 03 (ప్రజాజ్యోతి):**



పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యుల పదవి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. నూతన కమిటీ ఛైర్మన్ గా చైర్మన్ పార్థసారధి పంతులు, పాలకవర్గం సభ్యులుగా గోపాల్, సురేఖ రెడ్డి, ఆలూరి నర్సింలు, పాండ్య అర్చకుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఏర్పాటు చేయాలని ఆలోచన చేసిన మొట్టమొదటి వ్యక్తి నేనే అని 2014లోనే ఆలయ కమిటీ కోసం ఈవోను నియమించడం జరిగిందని ఆలయ కమిటీని కూడా ఏర్పాటు చేయాలని ఉంటే అది పారదర్శకంగా చేయకుండా అప్పటి ప్రభుత్వం తాత్కాలిక స్టే తీసుకురావడం జరిగిందని తెలిపారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలను మార్చి 9,10,11 మూడు రోజులు నిర్వహించడం జరుగుతుందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని, హిందూ బంధుమిత్రులందరూ కూడా బ్రహ్మోత్సవాల్లో పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అభివృద్ధిలో భాగ్యస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. పరిగి పట్టణంలోని కిష్టమ్మ గుడి తండాలో ఉన్న కృష్ణుడి అభివృద్ధి చేస్తానని, అదేవిధంగా కుల్కచర్ల మండలంలోని పాంబండ ఆలయ అభివృద్ధి గురించి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు 80 కోట్ల రూపాయలతో టెంపుల్ టూరిజం నిర్మించాలని ప్రణాళికను అందించడం జరిగిందని, తొందరలోనే మంజూరు కావడం జరుగుతుందని, అదేవిధంగా పూడూరు మండలం లోని దామగుండం 400 సంవత్సరాలు చరిత్ర కలిగిన శివుడి ఆలయం ఉందని పరిగి నియోజకవర్గంలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి వైఫ్ చైర్మన్ అయూబ్ జిల్లా ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ పవర్, మల్లేష్, పాలాద్రి శ్రీనివాస్ గుప్తా, దండు అశోక్,చిన్న నరసింహులు, రాజ పుల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వికసీత్ భారత్ యువ పార్లమెంట్ నోడల్ జిల్లాగా సిద్దిపేట

- యువత విక్సిత్ భారత్ యూత్ పార్లమెంట్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి :ప్రిన్సిపాల్ డా జి. సునీత

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**



దేశంలో యువత యొక్క ఆలోచన విధానాన్ని, అభిప్రాయాలను పాలసీ విధానంలో పొద్దుపరచి, ప్రపంచంలోనే భారత్‌ను అత్యంత శక్తి వంత మైనా దేశంగా తీర్చి దిద్దేందుకు, ప్రతిష్టాత్మకంగా భారత యువజన, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన విక్సిత్ భారత్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ కార్యక్రమానికి సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాం అన్నారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సునీత. రాష్ట్రంలో నోడల్ జిల్లాగా కళాశాలగా ఎంపికయిందని, దీని పరిధిలో మెడ్చల్ మల్కాజి గిరి జనగాం జిల్లాలు ఈ నోడల్ సెంటర్ పరిధిలో కి వస్తాయని అన్నారు సిద్దిపేట జిల్లాలోనీ యువకులు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ డా. జి. సునీత తెలిపారు.జిల్లా స్థాయిలో ఎంపికైన వారిని రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయిలో ఎంపికైన వారిని జాతీయస్థాయికి( పార్లమెంట్ )పంపించడం జరుగుతుంది. అన్నారు యువ పార్లమెంట్ ఫెస్టివల్‌లో పాల్గొన్న తలచు కున్న వారు గూగుల్ లో మై భారత్ పోర్టల్‌లో మెగా ఈవెంట్‌ను క్లిక్ చేయడం ద్వారా యువత నమోదు కావచ్చు. అన్నారు విక్సిత్ భారత్ యూత్ పార్లమెంట్ గురించి మీరు ఏమనుకుంటున్నారు అనే అంశం పై ఒక నిమిషం వీడియో రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు అప్లోడ్ చేయాలి అన్నారు. రిజిస్ట్రేషన్ కార్యక్రమం మర్చి 9వ తారీకు వరకు ఉంటుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సునీత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి, కార్యక్రమ అధికారులు డా. ఎం. శ్రద్ధానందం, జి. కిరణ్‌లు పాల్గొన్నారు. మిగితా వివరాలకు 9704425028 9000103953 సంప్రదించాలి అన్నారు.

# బాధిత కుటుంబానికి మంత్రి పొన్నం చేయుత మంత్రి చొరవతో 50 వేలు అందజేత

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంకటరెడ్డి కుటుంబానికి గోపాలమిత్ర సంఘము అన్నివేళలా అండగా ఉంటుందని గోపాలమిత్ర సంఘం జిల్లా నాయకులు శివకుమార్ తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంకటరెడ్డి కుటుంబానికి వెంకట్ రెడ్డి భార్య లక్ష్మీ కి మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో గోపాలమిత్ర సంగం ద్వారా 50వేల రూపాయల తక్షణ సహాయం అందించారు..ఈ మేరకు మందపల్లి గ్రామంలోని వెంకటరెడ్డి కుటుంబానికి సంఘం నాయకులు 50 వేల రూపాయల నగదు అందించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటరెడ్డి మరణ విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకు వెళ్ళగానే స్పందించి 50 వేల రూపాయల తక్షణ సహాయం అందించారన్నారు.ఇక ముందు కూడా వెంకటరెడ్డి కుటుంబానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తోపాటు గోపాలమిత్ర సంఘం అండగా ఉంటుందన్నారు.వెంకట్ రెడ్డి మరణం తమను ఎంతగానో కలిసివేసిందని ఆయన లేని లోటు తీర్చలేనిదని వాపోయారు..ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రెడ్డి, కుమార్, హుశయ్య, ఫయాజ్, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరేపల్లి పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి

**రాయపోల్ మార్చి 3 ప్రజా జ్యోతి**



ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించాలని సిద్దపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండలం ఆరేపల్లి ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల మధ్యాహ్న భోజనం కూరగాయలు వంట పాత్రలు ఎప్పటికప్పుడు పరిశీలించి పిల్లలకు మంచి భోజనం అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. అలాగే పరిశుభ్రత వాతావరణంలో పిల్లలకి మధ్యాహ్నం భోజనం అందించాలని తెలిపారు. తరగతి గదిలోకి వెళ్లి పిల్లల యొక్క సామర్థ్యాలను పరిశీలించి అందరూ పిల్లలు వర్క్ షీట్స్ ఏ విధంగా చేస్తున్నారో చూసి అభినందిస్తూ వెనుకబడిన పిల్లల్ని చదవడం, రాయడం వచ్చే విధంగా తగిన సమయం కేటాయించాలని సూచించారు. పాఠశాలలో ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారు అని డీఈవో శ్రీనివాస్ రెడ్డి అడగగా పాఠశాలలో ముగ్గురు ఉన్నారు. ఒకరు 2024 డిఎస్సి ఉపాధ్యాయ శిక్షణలో ఉన్నందున మరొకరు డిప్యూటేషన్‌లో మరొక పాఠశాలలో ఉన్నారని ప్రధానోపాధ్యాయులు ఏ చంద్రశేఖర్ తెలియజేశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పాఠశాలకు హాజరై పిల్లల సామర్థ్యాలకనుగుణంగా విద్యాబోధన అందేటట్టు చూడాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న క్షేత్ర కోనేరు మురుగు నీటిలో పుణ్య స్నానాలు



**కొమురవెల్లి,మార్చి 3,(ప్రజాజ్యోతి)**

ప్రముఖ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో గల కోనేరు లో భక్తులు శుద్ధిలేని మురుగు నీరులో పుణ్య స్నానాలు చేసి శ్రీ మల్లికార్జున స్వామి దర్శనానికి వెళ్లి అపవిత్రం చేస్తున్నారు అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం నర్సింహులు గౌడ్, ఏర్పుల మహేష్ ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కోనేరు నీటిని శుద్ధి చేయడానికి 9లక్షలతో నీటి శుద్ధియంత్ర కోనుగోలు చేస్తారు అని, ప్రస్తుతం నీటి శుద్ధియంత్ర పని చేయకపోవడంతో మురుగు నీటిలోనే పుణ్య స్నానాలు చేసి దర్శనానికి వెళ్లుతున్నారు అని తెలిపారు. ఆలయ అధికారులు వెంటనే నీటి శుద్ధియంత్రను మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కోనేరులో మురుగు నీరుతో పాటు పరిసరాల్లో అపరిశుభ్రంగా దుస్తులు, ప్లాస్టిక్ వంటివి ఉండడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ఆయన అన్నారు. దుస్తులు మార్చుకునే గదులు కూడా తీవ్ర దుర్వాసన రావడంతో బయటనే వృద్ధులు, మహిళలు, పిల్లలు మర్చుకోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలిపారు. కోనేరు పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి, భక్తులకు తాగునీటి సౌకర్యంతో పాటు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండ శ్రీధర్,గొల్లపల్లి ఆంజనేయులు, చల్లా బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ప్రజావాణికి దరఖాస్తులు 24**



మెదక్ (ప్రజాజ్యోతి )మార్చి -03

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 24 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క నెలలో రూ.46.62 లక్షల ట్యాక్స్ వసూలు

**– జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి**

వికారాబాద్ ప్రతినిధి, మార్చి03( ప్రజా జ్యోతి):



వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖలో ఫిబ్రవరి 2025 సంవత్సరం ఒక్క నెలకిగాను ట్యాక్స్ చెల్లించని 153 వాహనాలను సీజ్ చేసే 46,62,375 రూపాయల జరిమా నాను ఒక్క నెలలోనే వసూలు చేయడం జిరిగిందని జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇంకా ట్యాక్స్ చెల్లించని వాహనదారులు ఆన్ లైన్ లో లేదా మీసేవా ద్వారా ట్యాక్స్ చెల్లించాలని ఆయన తెలిపారు. ట్యాక్స్ చెల్లించనీ వాహనాల్లో ఎక్కువగా మధ్య, చిన్న వాహనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అలాగే ప్రతి ఒక్క వాహనదారుడు తమ వాహనాన్ని వారి మొబైల్ నెంబర్కి లింక్ చేసుకోవాలని, తద్వారా వాహనానికి సంబందించిన సమాచారం, ఫిటెనెస్, రెన్యువల్, టాక్సీ పేమెంట్స్ మొదలగు సమాచారం మొబైల్ ఫోన్ ద్వారా పొందవచ్చని అయన ఆ ప్రకటనలో తెలిపారు.

## నేడు ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం

జడ్చర్ల : మార్చి 01 (ప్రజా జ్యోతి)

ఇటీవల ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడ్డ వాహనాలను మంగళవారం ఉదయం 11 గంటలకు జడ్చర్ల ఎక్సైజ్ ఎస్ఐ కార్తీక్ తెలిపారు. ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పలు కేసులలో పట్టుబడ్డ ఒక మారుతి ఓమ్ని, ఒక మారుతి షిఫ్ట్ డిజైర్ కార్లకు మంగళవారం జడ్చర్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో వేలం వేసున్నట్లు తెలిపారు వేలంలో పాల్గొన్న తలచిన వారు 5000 రూపాయలు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని. వేలంలో వాహనం పొందని వారికి తిరిగి వారి డిపాజిట్ డబ్బులు చెల్లించడం జరుగుతుందని ఇతర విషయాల కొరకు జడ్చర్ల ఎక్సైజ్ పోలీస్ కార్యాలయంలో సంప్రదించాలని ఎక్సైజ్ ఎస్సై కార్తీక్ తెలిపారు.

## సరైన దాణా లేకపోవడంతో కోళ్లు మృత్యువాత పశువైద్యాధికారి వీరేశం స్పష్టం

కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 03



మండలంలోని నాయిని జలాల్ పూర్ గ్రామంలో స్థానికంగా ఉన్న ఓ పౌల్ట్రీ ఫారంలో ఒక బ్యాచ్ కు (45 రోజులు) గాను 7000 కోళ్లను పెంచుతుండగా 36 రోజులకు సుమారు రెండు కిలోల వరకు బరువు పెరిగిన కోళ్లు అకస్మాత్తుగా శనివారం నాడు ఒక్కొక్కటిగా మృతి చెందడంతో సోమవారానికి అవి సుమారుగా 4500 పైగా కోళ్లు మృతి చెందాయని పౌల్ట్రీ ఫారం యజమాని సత్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌల్ట్రీ ఫారం లీజుకు తీసుకొని కొనసాగిస్తున్నానని ఈ బ్యాచ్ లో కోళ్లు మృతి చెందడం వలన ఆర్థిక భారం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై కొల్చారం మండల పశు వైద్యాధికారి వీరేశం పౌల్ట్రీ ఫారంలో చనిపోయిన కోళ్లను పరిశీలించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ సంబంధించిన లక్షణాలు వలన ఈ కోళ్లు చనిపోలేవని ఈ ఫారంకు కోళ్ల పోషణ కొరకు పంపించే దాణా ఏదైతే ఉందో సరైన సమయంలో ఆ కంపెనీ వారు ఈ పౌల్ట్రీ ఫారంకు పంపకపోవడం వలన గత మూడు రోజుల నుండి వాటి పోషణ కొరకు దాణా అందించకపోవడం ఒకవైపు అధిక ఉష్ణోగ్రతతో వాటిలో డిహైడ్రేషన్ మొదలై స్టార్ రేషన్ డెత్తో పౌల్ట్రీ ఫారంలో కోళ్లు మృతి చెందాయని ఆయన తెలిపారు. చనిపోయిన కోళ్లను జనసంచారానికి దూరంగా గొయ్యి తీసి సున్నం బ్లీచింగ్ వేసి పూడ్చి పెట్టాలని తెలిపారు.ఈ మరణాల గురించి ఎటువంటి భయాం దోళన చెందవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు. పశు వైద్యాధికారి తో పాటు వెటర్నరీ అసిస్టెంట్ గట్టయ్య, మహిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, మార్చి 03 (ప్రజా జ్యోతి):



ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో 22 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగుచర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మహిళ చట్టాలపై షి టీమ్ అవగాహన






మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 03 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని,రేడియంట్ హైస్కూల్లో నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు విద్యార్థులకు బాల్య వివాహాలు,ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పొక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్,గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు మరియు తదితర అంశాలపై విద్యార్థుల కు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య లు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను, నేరాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థులు చిన్నతనం నుండి చదువుపై శ్రద్ధ కనబరచి బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు ముఖ్యంగా సామాజిక మధ్య మాలైనా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు,వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ మరియు భద్రత కొరకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి పిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మంచిగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పోలీసు శాఖ తరపునే కాకుండా ఇతర శాఖల ఆధ్వర్యంలో కూడా ఇకపై నిత్యం ఇలాంటి అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు మరియు ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, భరోసా సెంటర్ టీం ప్రమీల, రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి క్రమశిక్షణ,ప్రణాళికతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి: జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయరాజ్

గద్వాల మార్చి 03(ప్రజా జ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు,మొదటి సంవత్సరం విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ జి కృష్ణ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయ రాజు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో హృదయ రాజు మాట్లాడుతూ, విద్యార్థులు మంచి క్రమ శిక్షణ, మంచి ప్రణాళికతో చదువుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకొని ఆధ్యాపకులు మెచ్చే విధంగా మరియు గర్వపడేలా ఉండాలని విద్యార్థులకు సూచిం చారు. అదేవిధంగా ఇటీవల కాలంలో పెరిగిన సాంకేతిక విప్లవాన్ని వినియోగించుకుని ఒక మంచి లక్ష్యంతో అధ్యాపకుల సూచనలు పాటిస్తూ, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. అదేవిధంగా ఈ కళాశాల యొక్క వసతులను విద్యా బోధనను గ్రామాలలో వివరించి ఇప్పుడు పదవ తరగతి అయిపోయే విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి కృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు రాబోయే పరీక్షలలో మంచి ఉత్తీర్ణత శాతంతో పాసై దీని తర్వాత జరిగే ఎంసెట్ మరియు ఇతర ప్రవేశ పరీక్షలలో కూడా పోటీపడే విధంగా సమయ



పాలన పాటించి చదవాలని ఇది భవిష్యత్తుకు మంచి పునాది వేస్తుందని సూచించారు. తదుపరి ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉర్రూతలూగించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహులు, రామాంజనేయులు గౌడ్, భాగ్యలక్ష్మి, గోవర్ధన్ శెట్టి, రవికుమార్, శ్రీనాథ్, తిమోతి, రవి ప్రకాష్ శెట్టి, జయరాం, కమల హాసన్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మనసున్న మారాజు మా రేవంతు సీఎం హోదా మరిచి అలనాటి మిత్రులతో ముచ్చట్లు..

- గురువులతోనూ మాటామంతి ...
- ప్రత్యేక ఆకర్షణగా తైలం శంకర్ ప్రసాద్
- ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవ పై ప్రశంసల జల్లు.
- ముఖ్యమంత్రి స్నేహితురాలు వాకిట శ్రీదేవి

వనపర్తి ప్రతినిది మార్చి3:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి బాటలో భాగంగా వనపర్తి లో 1000 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అయితే ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారిక కార్యక్రమాలతో పాటు నివాసమున్న వనపర్తి పట్టణంలో గత స్మృతులను నెమరు వేసుకున్నారు. అద్దెకు నివాసం ఉన్న ఇంటి యజమానురాలు పార్వతమ్మ కుటుంబాన్ని ఆత్మీయ పలకరింపతో పాటు చిన్ననాటి స్నేహితులను, గురువులను సైతం ఆప్యాయంగా ఆత్మీయంగా పలకరించారు. ఎవరు ఊహించని రీతిలో సీఎం హోదాను పక్కనపెట్టి రెండు గంటలపాటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం కోసమెరుపు. ప్రతి ఒక్కరిని పేరు పేరునా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తన చిన్ననాటి మిత్రుడు వనపర్తికి రావడంతో తోటి స్నేహితులు మధురస్మృతులను పంచుకున్నారు. మనసున్న మారాజు రేవంతు అని కొనియాడారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డిసిసి మాజీ అధ్యక్షులు శంకర్ ప్రసాద్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు మరోపక్క ఎమ్మెల్యే మేఘా రెడ్డి చూపించిన చొరవ పట్ల పలువురు ప్రశంసల జల్లులు కురిపించారు. ఈ సందర్భంగా తైలం శంకర్ ప్రసాద్ మేనకోడలైన వాకిట శ్రీదేవి చే ముఖ్యమంత్రి కి శాలువాతో సన్మానం చేయించి పరిచయం చేశారు. ఈ సందర్భంగా వాకిట శ్రీదేవి మాట్లాడుతూ 1983-85 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల వనపర్తి నందు నాతోపాటు బైపిసి విద్యను అభ్యసించారన్నారు. ఆ రోజుల్లోనే ఆయనకు స్నేహితులు అంటే చాలా అభిమానం ఉండేదన్నారు. స్నేహితుల కోసం ఎంత దూరమైనా వెళ్లే వ్యక్తిత్వం,ధైర్యము పట్టుదల సంకల్పము ఆత్మ విశ్వాసంతో పరిస్థితులను సమస్యలను అధిగమిస్తూ ముందు కెళ్లేవారని గుర్తు చేశారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రము ఏర్పడ్డాక రెండవ ముఖ్యమంత్రి గా మా స్నేహితుడు ఉండడం మంచి పనులు చేస్తుండటం ఆనందపడుతున్నామన్నారు. ఇదే క్రమంలో మేము 14 నెలలుగా తనని అభినందించడానికి సమయం కోసం వేచి చూసామని అది ఆదివారం వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కి వెయ్యికోట్ల రూపాయల పనులలో భాగంగా తను చిన్ననాటి మిత్రులు కాలేజీ మిత్రులు అందరికీ అపూర్వ ఆత్మీయ సమ్మేళనం వేదిక కల్పించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి క్యాంప్ ఆఫీసులో మంచి విందు భోజనం పెట్టించడమే కాకుండా, భోజన విరామ సమయంలో సుమారుగా రెండు గంటల సమయం



మాతో కేటాయించి పేరుపేరునా అందరినీ పలకరిస్తూ 40 సంవత్సరాల కింద ఉన్న మా స్నేహితుడు రేవంతు సీఎం అయినప్పటికీ కూడా కించిత్ సీఎం హోదా చూపకుండా కాలేజీలో ఎలా ఫ్రెండ్స్ తో మాట్లాడేవారో అంతే ఆత్మీయంగా అభిమానంగా ఆప్యాయతగా మాట్లాడి మా అందరిని ఆనందపరిచాడన్నారు.మా జీవితానికి మరచిపోని మధురానుభూతులను అందించిన విషయంలో కూడా గొప్ప వ్యక్తిత్వాన్ని సింప్లిసిటీ ని ప్రదర్శించారాన్నారు.మాతో కలిసి పంచుకున్న ఆప్యాయత, ఆనందము వెయ్యిసార్లు పొగిడినా సరిపోదన్నారు. మా స్నేహితుడు అప్పుడు గొప్ప వాడే ఇప్పుడు గొప్పవాడే అని మనసున్న ముఖ్యమంత్రి రుజువు చేసుకున్నాడన్నారు. నాకు మరో అరుదైన అవకాశాన్ని కల్పించి తనతో పాటు భోజనం చేస్తూ కొన్ని విషయాలను చర్చించే అవకాశాన్ని మా ఫ్రెండ్ సీఎం కల్పించారు .నేను ఉపాధ్యాయురాలిగా మా విద్యార్థుల టెక్స్ బుక్స్ క్వాలిటీని పెంచమని మరియు మాకు ఎన్నో ఏళ్లుగా ఆగిపోయిన జూనియర్ లెక్చరర్ల డైట్ లెక్చరర్ ప్రమోషన్లను ఇవ్వమని కోరడం జరిగిందన్నారు. అట్లాగే 20 ఏళ్లుగా ఆగిపోయిన పిఈటీల భాషా పండితుల అప్రిడేషన్ టీచర్స్ ల బదిలీలను చేసిన యువ ముఖ్యమంత్రిగా 23 వేల ఉపాధ్యాయుల అభిమానానికి పాత్రుడైన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.ఇంకా చాలా విషయాలపై సరదాగా ముచ్చడించుకోవడం జరిగిందన్నారు. ఆదివారం రోజున మా జీవితానికి దీపావళి పండుగ వచ్చిన రోజుగా మా కుటుంబాలతో రక్త సంబంధీకులతో పండగ చేసుకున్న రోజు అన్నారు.ప్రస్తుతం నేను జడ్.పి.హెచ్.ఎస్ అన్నారంలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నా నేను వాకిట శ్రీదేవి తెలిపారు. ఈ అరుదైన గౌరవాన్ని దక్కించు కున్నందుకు గర్వపడుతూ సీఎం రేవంత్ కు అభినందనలు తెలియ జేసారు. నా మేనమామ తైలం శంకర్ ప్రసాద్ కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా వనపర్తి లో పరిచయం అక్కర్లేని వ్యక్తి చొరవ తీసుకొని నాకు ఇంతటి అవకాశాన్ని కలిగించారని గుర్తు చేశారు. వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటున్నాన్నారు. వారి కష్టానికి ఫలితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి హయాంలో అయినా ఉన్నతమైన కార్పొరేట్ పదవి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

## జేఎన్టీయూ క్యాంపస్ ఏర్పాటుకు కృషి చేయాలి

-విద్యా మండలి చైర్మన్‌ను కోరిన ఎమ్మెల్యే



నాగర్ కర్నూల్,మార్చ్ 03(ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ శాసనసభ్యుడు డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి సోమవారం ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణా రెడ్డితో హైదరాబాదులోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ఈ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో JNTU క్యాంపస్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. క్యాంపస్ కు సంబంధించిన మౌలిక వసతులు, ఏర్పాటు,ఏఐ కోర్సులను అందుబాటులోకి తీసుకురావాలని అందుకు సంబంధించిన వెసులు బాటు చర్యల గురించి సవివరంగా చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణారెడ్డి స్పందిస్తూ నాగర్ కర్నూల్ నియోజకవర్గం కావడం వల్ల JNTU ఏర్పాటుకు తన పూర్తి మద్దతు ఉంటుందని అన్నారని ఎమ్మెల్యే అన్నారు.కళాశాల ఏర్పాటు కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని,ఎమ్మెల్యేతో కలిసి కృషి చేస్తానని చైర్మన్ వివరించారని ఎమ్మెల్యే అన్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 03 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో సోమవారం లయన్స్ భవనం నందు లయన్స్ క్లబ్ భీమా ఆధ్వర్యంలో నిర్వహిం చినటువంటి ఉచిత కంటి వైద్య శిబిరం విజయ వంతంగా ముగిసింది అని లయన్ క్లబ్ అధ్యక్షులు డి.వి చారి తెలిపారు. విజన్ డిస్టిక్ చైర్పర్సన్ కదుమూరు శ్రీనివాస్ సహకారంతో పాలమూరు రారెడ్డి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో చేపట్టిన కంటి వైద్య శిబిరంలో దాదాపు 60 మందికి కంటి పరీక్షలు చేయగా 57 57 మందికి సమస్యలు గుర్తించి శాస్త్ర చికిత్స అవసమని సూచించగా, 42 మందిని కంటి ఆపరేషన్ కోసం పాలమూరు రారెడ్డి కంటి ఆసుపత్రికి తరలించామని తెలిపారు. మిగతావారిని వచ్చే నెలలో తరలిస్తామన్నారు. కంటి ఆపరేషన్ తర్వాత రోగులకు ఉచిత మందులు, కళ్లద్దాలు అందించడం జరుగుతుందని తెలిపారు. మక్తల్ పరిసర ప్రాంత ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి అంజన్ ప్రసాద్, సభ్యులు మఠం వాదిరాజ్, మామిళ్ల పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కి వచ్చే ప్రతి ఫిర్యాదు పై వెంటనే స్పందించి,చట్టపరంగా చర్య తీసుకోవాలి

**- డిఎస్పి వై.మోగిలయ్య**



**గద్వాల మార్చి 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

పోలీస్ స్టేషన్ లకు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి,చట్ట ప్రకారం చర్య తీసుకొవడం జరుగుతుందని డిఎస్పి వై.మోగిలయ్య అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు డిఎస్పి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 08 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన డిఎస్పి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో భూ వివాదాలు, కుటుంబ అస్తి పంపకాల తగాదాలు, సైబర్ మోసాలు, వేధింపులు, ఇతర అంశాల పై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదుల పై క్షేత్రస్ధాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొనీ వెంటనే రిపోర్ట్ పంపాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో గద్వాల్, ఆలంపూర్, శాంతి నగర్ సీఐ లు టీ.శ్రీను,రవిబాబు,టాటా బాబు పాల్గొన్నారు.

## నీటిమట్టం పెంచేందుకే నీటి నిల్వ పనులు

**- ఎంపీడీవో నరేందర్ రెడ్డి**

**- నీటి నిలువ పనులు, మొక్కల పెంపకం పరిశీలన**




**యాచారం, మార్చి 03 (ప్రజాజ్యోతి):**

రానున్న వర్షాకాలంలో బోరు బావుల్లో నీటిమట్టం పెంచేందుకై నీటి నిలువ జలాశయా(గుంత)లు ఉపయుక్తంగా ఉండనున్నట్లు ఎంపీడీవో నరేందర్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలో సోమవారం చింతుళ్ళలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా కొనసాగుతున్న నీటి నిలువ పనులతో పాటు తక్కల్లపల్లిలో నర్సరీలో మొక్కలను అధికారులతో కలిసి పరిశీలించారు. చుట్టూ ఉన్న వాగులు వంకల ద్వారా ప్రవహించే నీరంతా నిర్మిస్తున్న గుంతల్లో నిలువగా ఉంటుందని అన్నారు. నిల్వ ఉన్న నీటిమట్టంతో పరిసర ప్రాంతంలోని బోరు బావులు నీటిమట్టం పెరిగేందుకు ఉపయోగ పడనున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా గుంతల్లో నిల్వ ఉన్న నీటిని మూగజీవాలు దప్పిక తీర్చుకునేందుకు దోహదపడతా యన్నారు. నీటి నిలువ పనులను కొలతల ప్రకారం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నర్సరీలో వేసవి దృష్ట్యా ఏ ఒక్క మొక్క ఎండిపోవడానికి వీలులేదని నిత్యం మూడు పూటలా నీళు పట్టాలని క్షేత్ర సహాయకులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఇంజనీర్ శివ శంకర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## నూతన ఉపాధ్యాయులు ప్రేరణ శిక్షణ కార్యక్రమాన్ని తరగతి గదులకు తీసుకెళ్లండి: సిక్త పట్నాయక్ కలెక్టర్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చ్ 03:**

జిల్లా స్థాయిలో నూతన ఉపాధ్యాయులకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నారాయణపేట నందునిర్వహించిన మూడు రోజుల శిక్షణ ముగింపుకార్యక్రమానికి కలెక్టర్, శ్రీమతి సిక్తా పట్నాయక్ హాజరై విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించడంలో నూతన ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని. టెక్స్ట్ బుక్ ను, హ్యాండ్ బుక్కును వర్క్ బుక్ ను అలైన్ చేస్తూ వెనుకబడిన విద్యార్థులు విషయం లో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ జిల్లాను ఎస్ ఎల్ ఎన్ కార్యక్రమంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. జిల్లాలోని కొంతమంది ఉపాధ్యాయులు పనితీరు విన్నూత్నంగా ఉందని , అట్టి ఉపాధ్యాయులను ప్రశంసిస్తూనే, ఇటీవల నిర్వహించిన మిడ్లైన్ పరీక్షలో విద్యార్థుల ఫలితాలు మరింత ఆశ జనకంగా ఉండాల్సిందని ఇకనుంచి తప్పని సరిగా పాఠశాల సందర్శన సమయంలో తరచుగా మిమ్మల్ని కలుస్తుంటా నని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రేరణాత్మక మైన తన అను భవాలను పంచుకుంటూ, ఉపాధ్యాయ వృత్తి యొక్క గొప్పతనాన్ని శరాజేశ్వర్ జిహెచ్ఎం వేపుర్ చెప్పారు. డిఈవో గోవింద రాజులు గారు మాట్లాడుతూ ఏ రకమైన బోధనా పద్ధతి తరగతికి సరి పోతుందో అందుకు అనుగుణంగా పలు ఉదాహరణలు తీసుకొని బోధించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ అధికారి - కోర్స్ డైరెక్టర్ విద్యాసాగర్, కోర్సు కోఆర్డినేటర్ కృష్ణారెడ్డి, మద్దూర్ ఎంఈఓ బాల కిష్టప్ప గారు, ఏ ఎస్ ఓ శ్రీనివాస్, వివిధ సబ్జెక్టుల డిఆర్పీలు శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, రాఘవేంద్ర, విశ్వనాథ్ రెడ్డి, సుధీర్, అపర్ణ, శశిధర్ రెడ్డి, అనిత , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధారాలుంటే బహిర్గతం చేయాలి తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు.

**- మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్**

**నర్వ మార్చి 03 ప్రజా జ్యోతి**



మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఎన్నికల కంటే ముందు డబ్బులు లేవని,ఎమ్మెల్యే గెలిచిన తర్వాత కోట్లు సంపాదించాడని,కార్లు కొన్నాడని, భూములు కొనుగోలు చేశారని చేస్తున్న ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు ఉంటే బహిర్గతం చేయాలని నర్వ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్ సవాలు విసిరారు.కొందరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పేరుతో తప్పుడు ప్రచారం,తప్పుడు ఆరోపణలు చేస్తూ బురద జల్లే చేస్తే సహించేది లేదని హెచ్చరించాడు.సోమవారం నర్వ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం జలంధర్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్న నర్వ మండలంలో పోలీస్ స్టేషన్ ముందు బిజేపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని చెప్పి అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి నాయకుడు చేసిన ధర్నా కార్యక్రమం హాస్యాస్పదంగా ఉండన్నాడు. ఊసరవెల్లి రంగులు మార్చినట్లుగా పార్టీలు మార్చే నీతిలేని వ్యక్తి లక్ష్మి కాంత్ రెడ్డి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పై నిరాదారమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని, ఏఒక్క ఆధారమైన ఉంటే ఉత్తరాలు రాసే బదులు బహిరంగంగా చర్చకు రావాలని డిమాండ్ చేశారు.సోషల్ మీడియాలో ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల,ముఖ్య నాయకులు,వివిధ గ్రామాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ అవగాహన సదస్సు పిల్లలకు చట్టాలపై అవగాహన ఉండాలి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్**

**సంగారెడ్డి, మార్చ్ 3, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**




జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం ఈ రోజు మహాత్మా జ్యోతి బా పూలే ,బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ,ఇంద్రేశం , పటాన్చెరు మండలం నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వారోస్తవ కార్యక్రమములో బాగంగా న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు.మహిళా సాదికరత సాధించడం కోసం ఈ మహిళా ధీనొస్తవ కార్యక్రమలు జరుపుతున్నామని, విద్యార్థులకు, ఉపాధ్యా యులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. మరియూ జడ్జి విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత ఎలా ఉందో తెలుసుకున్నారు. మరియుఅక్కడ హాస్టల్ వార్డెన్ ని పిల్లలకు అందించే తిండి, వసతి వివరాలు అదిగి తెలుసుకున్నారు. ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ ,పటాన్చెరు సబ్ ఇన్స్పెక్టర్ కుర్షీద్, ప్రిన్సిపాల్ నాగ జ్యోతి ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## “సివిల్ సర్వీసులను మొదటి ప్రయత్నంలో ఎలా క్లియర్ చేయాలి” అనే అంశంపై CMRCET కళాశాలలో విజయవంతంగా సెమినార్ నిర్వహణ.

**హైదరాబాద్, మార్చి 3:**

“సివిల్ సర్వీసులను ప్రథమ ప్రయత్నంలో ఎలా క్లియర్ చేయాలి” అనే అంశంపై మేడ్చల్ లోని CMR కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లో సోమవారం విజయవంతంగా సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని VINGS మీడియా , G 5 మీడియా గ్రూప్ మరియు 21st Century IAS అకాడమీ ద్వారా నిర్వహించారు. 21st Century IAS అకాడమీ ఛైర్మన్ శ్రీ పి. కృష్ణ ప్రదీప్ విద్యార్థులతో మాట్లాడారు. ప్రధాన మంత్రి అవార్డు అందుకున్న IAS అధికారి శ్రీమతి అమ్రపాలి గారి ప్రయాణాన్ని వివరిస్తూ, అభ్యర్థులకు ఆదర్శంగా నిలిచేలా సూచించారు. తనకు ఉన్న అధికారంతో ప్రజలకు తాను చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. 21st Century IAS అకాడమీ డైరెక్టర్ మరియు చీఫ్ మెంటార్ డా. భవాని శంకర్, IIT & IIM విద్యార్థులకే UPSC అవకాశాలు ఉంటాయని భావించడం ఒక అపోహ అని చెప్పారు. సాధారణ డిగ్రీ కళాశాలల విద్యార్థులకూ UPSC లో విజయావకాశాలు సమానంగా ఉంటాయి అని వివరించారు. UPSC ప్రశ్నలు 6వ తరగతి స్థాయి ప్రాథమిక సూత్రాల ఆధారంగా ఉంటాయి కాబట్టి, కచ్చితమైన ప్రణాళికతో ఎవరైనా సివిల్ సర్వీసులను క్లియర్ చేయగలరు అని



సూచించారు. ఈ సెమినార్ లో CMR CET డైరెక్టర్ మేజర్ డా. నారాయణ చేతుల మీదుగా “సివిల్స్ ఆస్పిరెంట్స్ క్లబ్” పోస్టర్ ను అధికారికంగా ఆవిష్కరించారు. డా. పి. రవి కుమార్ (డీన్ – ఫ్యాకల్టీ – స్టూడెంట్ అఫైర్స్) మరియు డా. జి. దేవదాసు (డీన్ – అకడమిక్స్), ఈ సెమినార్ ద్వారా అందిన సూచనలు, మార్గదర్శనాన్ని విద్యార్థులు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సెక్రటరీ – కరస్పాండెంట్ శ్రీ.గోపాల్ రెడ్డి, CEO అభినవ్ కుమార్, డైరెక్టర్ మేజర్ డా. నారాయణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టుకున్నారు.... వదిలేశారు లక్ష్మాపూర్‌లో అక్రమ మట్టి రవాణా

**– నీకింత నాకింతా అన్నట్లుగా రెవెన్యూ సిబ్బంది**

**శామీర్ పేట్, మార్చి 03,(ప్రజాజ్యోతి)**

మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలంలో మట్టి మాఫియా బరి తెగిస్తోంది. మండల వ్యాప్తంగా అక్రమంగా తరలింపు సాగిపోతోంది. ఎవరు ప్రశ్నించినా.. అడ్డుకున్నా అగేది లేదన్నట్లుగా యథేచ్ఛగా పెద్ద ఎత్తున జరుగుతోంది. మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ఆదివారం సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు, అధికార పార్టీకీ చెందిన ఓ నాయకుడు రెవెన్యూ అధికారులకు ఫోన్ చేయడంతో అక్రమంగా తరలుస్తున్న మట్టి లారీలను వదిలేశారు. అక్రమంగా తరలిస్తున్న మట్టి లారీల యజమానులతో ఒప్పంధాలు చేసుకుంటున్నారని, అక్రమ మట్టి దందాలో నీకింత నాకింత అన్నట్లుగా అక్రమ మట్టి రవాణా జరుగు తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.మండలంలో ఇంత తతంగం జరుగుతున్నా క్షేత్రస్థాయిలో ఉద్యోగులు అటుగా కన్నెత్తి చూడటం లేదు. అర్ధరాత్రి పూట మట్టి అక్రమ రవాణాకు అక్రమార్కులు ఆద్యం పోస్తున్నారు. చూసేవారికి మట్టే అనిపిస్తుంది, కానీ అది దొంగిలించే వాడికి కోట్ల రూపాయల ఆదాయం తెచ్చి పెడుతుంది. ఇంత తతంగం నడుస్తున్నా ఈ మట్టి అక్రమ రవాణా పై అసలు ఏ శాఖకు అడ్డుకట్ట వేసే అధికారం ఉందనే సందేహం కలుగుతుంది. ఎన్నో మార్లు మట్టి అక్రమ రవాణా పై రెవెన్యూ శాఖకు, ఇరిగేషన్ శాఖకు పలుమార్లు ఫిర్యాదులు



చేసినా ఏ శాఖ కూడా సక్రమంగా స్పందించక పోవడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాత్రి వేళల్లో లారీలు, టిప్పర్ల ద్వారా మట్టి తరలింపుతో పల్లెలు ప్రశాంతత కోల్పోతున్నాయి.

**ఆర్ ఐ రంజిత్ కుమార్ వివరణ**

మండలంలో అక్రమ మట్టి దందాపై ప్రశ్నించగా అర్ధరాత్రి సమయంలో మట్టి తరలిస్తున్నట్లు వచ్చిన వార్తలు నిజమేనని,లక్ష్మాపూర్ లో అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు,సమాచారం అందిన వెంటనే తమ రెవెన్యూ సిబ్బందిని పంపించగా మట్టి తవ్వకాల ప్రదేశం నుండీ లారీలు వెళ్ళిపోయినట్లు ఆర్ఐ వెల్లడించారు. పూర్తిగా విచారణ చేపట్టి పై అధికారులకు రిపోర్ట్ చేస్తానని తెలిపారు.

## సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మిద్దెల మల్లారెడ్డి

**శేరిలింగంపల్లి, మార్చ్ 03 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బి సి బ్లాక్ లలో జోరు అందుకున్న అక్రమ నిర్మాణాలు ఉదాహరణకు ప్లాట్ నెంబర్ 432 సిబ్లాక్ ఇట్టి ప్లాటు నిర్మాణదారుడైనటువంటి బిల్డర్ జిహెచ్ఎంసి అధికారులను మభ్యపెట్టి రెండు అంతస్తులు నిర్మాణానికి అనుమతులు తీసుకొని ఏడు అంతస్తుల నిర్మాణం చేసినాడు ఇలా ఎవరికీ వారు ఇష్ట రాజ్యాంగా రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఏడు ఎనిమిది అంతస్తులు నిర్మిస్తుంటే పక్కనే ఉన్న ఫ్లాట్ యజమానుల పరిస్థితి ఏంది మరియు మౌలిక సదుపాయాల పరిస్థితి ఏంది అని మేము గతంలోనే తెలియపరిచినాము కానీ జిహెచ్ఎంసి అధికారులను మభ్యపెట్టి ఇంత భారీ నిర్మాణం చేపట్టినటువంటి నిర్మాణదారుని పైన మరియు ఫిర్యాదులు చేసిన గాని పట్టించుకోని అధికారుల పైన చర్యలు తీసుకోవాలని పత్రిక ముఖంగా జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ గారికి తెలియపరుస్తున్నాను ఇలాగే ఎవరికీ వారు రెండు అంతస్తులు అనుమతులు తీసుకొని ఏడు ఎనిమి అంతస్తులు నిర్మిస్తూ పోతుంటే వచ్చే రోజులలో మనుషులు నివసించడానికి చాలా ఇబ్బందులు పడే అవకాశం ఉంటుంది కావున వెంటనే ఇట్టి ప్లాట్ నంబర్ 432 శ్రీరామ్ నగర్ సి బ్లాక్ పైన చర్యలు తీసుకోగలరని తెలియపరుస్తున్నాను మరియు



విజిలెన్స్ వారు నాక్ వారు ఎందుకు ఇలా నిర్మాణాల పైన చర్యలు తీసుకోవడం లేదు వారు కూడా ప్రజలకు తెలియపరిచే అవసరమెంతైనా ఉన్నది ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని మిద్దెల మల్లారెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రజావాణికి 37 ఫిర్యాదులు



**సంగారెడ్డి , మార్చ్ 3, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జడ్పీసీఈఓజానకి రెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 37 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జడ్పీసీఈఓ తో పాటు DM సివిల్ సప్లై రాజేశ్వర్, డీపీఓ సాయిబాబా, కలెక్టరేట్ ఏవో పరమేష్, లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్య క్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాధితునికి సెల్ఫోన్ ను అందజేసిన ఎస్సై

**రాయికోడ్ మార్చి 3 (ప్రజాజ్యోతి)**



రాయికోడ్ మండల శంషుద్దీన్ పూర్ గ్రామానికి చెందిన జగన్నాథ్ అనే యువకుడు ఇటీవల సెల్ఫోన్ పోగొట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. సిఈఐఆర్ ద్వారా ఫోన్ ట్రేస్ చేసి, బాధితునికి సోమవారం ఎస్ఐ నారాయణ సెల్ఫోన్‌ను అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎవరైనా సెల్ ఫోన్ దొంగలించిన, పోగొట్టుకున్న వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అందజేసిన ఎస్ఐకి జగన్నాథ్ కృతజ్ఞతలు తెలిపాడు. కార్యక్రమంలో శివకుమార్, తుకారం తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటా:

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**

**కుత్బుల్లాపూర్ మార్చ్ 3(ప్రజా జ్యోతి )**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీ పూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లా పూర్ నియోజక వర్గానికి చెందిన నాయకులు, కార్య కర్తలు, సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరిం చాలని ప్రజలు విన్నవించారు. వారు సాను కూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసు కెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా పలు శు భకార్యాలు, వివాహ వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి

## -రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపు



కుత్బుల్లాపూర్ మార్చి 3(ప్రజా జ్యోతి )

రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యల పై బలమైన పోరాటాలు నిర్వహించేందుకు ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని అన్నారు. సోమవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోనిలో ఆ జిల్లా కమిటీ చేపట్టిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయనతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, వల్లాల జగన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం మరింత బలోపేతం కావాలని సూచించారు. జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాట వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాపితంగా ఫెడరేషన్ సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, జర్నలిస్టులంతా సభ్యులుగా చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లాలో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ను మరింత బలోపేతం చేయాలని మామిడి సోమయ్య కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ, జర్నలిస్టులకు గత ప్రభుత్వం చేసిన ద్రోహం దేశంలో మరే ప్రభుత్వం చేయలేదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, రాబోయే రోజుల్లో సమస్యలపై ఫెడరేషన్ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు కొలుపుల వివేకానంద, బొక్క దయాసాగర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల టీవీ రాజు, గోపాల్, నాయకులు ఐలయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియులో చేరిన సెంట్రింగ్ కార్మికులు కార్మిక హక్కుల కోసం కార్మిక చట్టాల అమలు కోసం పోరాడేది సిఐటియు సంఘమే.కీలు కానీ లక్ష్మణ్



కుత్బుల్లాపూర్ మార్చ్ 3(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ మండలం వివిధ బస్తీలలోని సెంట్రింగ్ కార్మికులు సిఐటియు షాపూర్ నగర్ కార్యాలయంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్ సమక్షంలో సీఐటీయూలో చేరిక ఈ కార్యక్రమంలో కీలుకానీ లక్ష్మణ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండల పరిధిలో సెంట్రింగ్ కార్మికులు సిఐటియు నాయకత్వం మీద ఉన్న నమ్మకంతో సంఘంలో చేరడం జరిగిందని సెంట్రింగ్ కార్మికులకు గుత్తేదారుల నుంచి గాని బిల్డర్స్ నుంచి గాని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సిఐటియు సంఘం వాళ్లకు అండగా ఉంటుందని వాళ్ళ సమస్య పరిష్కారంలో భాగస్వామ్యం అవుతామని, ఇప్పటికే, భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుల విషయంలో పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించి ప్రమాదం జరిగిన కార్మికులకు నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుందని భవన నిర్మాణ కార్మికులకు పేరుకే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వడంతో నే అధికారులు చేతులు దులిపేసుకున్నారని భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు గుర్తింపు కార్డులు ఉన్న ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు మొత్తం కూడా దళారులమయమైందని నిరక్షరాస్యులైన భవన నిర్మాణ కార్మికులను దళారులు, సంక్షేమ బోర్డు అధికారులు దోపిడీ చేస్తున్నారని వందల కోట్ల రూపాయలు కార్మికుల సంక్షేమం కోసం కాకుండా ప్రభుత్వ అవసరాలకు వాడుకుంటు నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు మొండి చేయి చూపిస్తున్నారని పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు సంవత్సరాలు గడిచిన పరిహారం అందడం లేదని ఏదైనా ఒకరిద్దరికి వచ్చిన డబ్బుల్లో నుంచి దళారులకే సగం పోతున్నాయని మరణించిన కార్మికుడి కుటుంబానికి సగం డబ్బులు వస్తున్నాయని వెంటనే ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఇల్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ కార్మిక సంఘం నాయకులు కృష్ణ, మధు, దిగంబర్, చంద్రకాంత్, దీపక్, మారుతి, కిషోర్, రవి, కరీం, రోషన్, సుధా, సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య సంఘ నూతన కార్యాలయంలో ప్రారంభించిన పిఎస్ సి చైర్మన్ గాంధీ



శేరిలింగంపల్లి,మార్చ్ 03 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ లో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆర్యవైశ్య సంఘం మాదాపూర్ వారి నూతన కార్యాలయంను మాదాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ గారితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం మాదాపూర్ వారి నూతన కార్యాలయంను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, చిన్న చిన్న సమావేశాలు పెట్టుకోవడానికి ఎంతగానో తోడ్పడుతుంది అని, సంఘము సమావేశాలు, కుటుంబ సభ్యులతో కలిసి చర్చించుకోవడానికి అన్ని హంగులతో సకల సౌకర్యాలతో సంఘం కార్యలయం ను నిర్మించుకోవడం అభినందనియం అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య తన దృష్టికి తీసుకువచ్చిన పరిష్కరిస్తానని, మీకు ఎల్లవేళలో అందుబాటులో ఉంటానని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడల రాజు, ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్, కొక్కుల్ల బాల్ రాజు గుప్తా,జనరల్ సెక్రటరీ కొండూరు మురళి గుప్తా, కోశాధికారి, దొడ్ల సుధాకర్ గుప్తా ,మండల మాజీ ప్రెసిడెంట్ గోలి రాజు, లింగం గుప్తా, శ్రీనివాస్ గుప్తా, బద్దం భాస్కర్ గుప్తా, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసింది - కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ మార్చ్ 3(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజక వర్గం ప్రజలతో కలిసి వారి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పెద్దపీట వేసిందాన్నారు. మహిళల అభ్యున్నతి కోసం మన ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందాన్నారు.. నియోజక వర్గం లో ఉన్న స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుంటే ఆందోళన తప్పదు

## – బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



కూకట్ పల్లి, మార్చి 03 (ప్రజా జ్యోతి) :

ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుంటే ఆందోళన తప్పదని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం ఇంటర్మీ డియట్ పరీక్షల సందర్భంగా విద్యార్థులు పరీక్షలు రాయ కుండా హాల్ టికెట్ ఇవ్వట్లేదు అని విద్యార్థులు ఇచ్చిన సమాచారం మేరకు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ స్థానిక బీజేవైఎం నాయకులుతో కలిసి వివిధ కార్పొరేట్, ప్రవేట్ కళాశాలల యజ మాన్యాలను కలిసి హాల్ టికెట్లు ఇవ్వాలని కోరి విద్యార్థులకు హాల్ టికెట్ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఏ ఒక్క విద్యార్థికి హాల్ టికెట్ ఆపకుండా ప్రతి ఒక్కరికి ఇవ్వాల్సిందిగా యజమాన్యాలను కోరుతున్నాము అన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుతో ఆడుకోకుండా పరీక్షలు సజావుగా వ్రాసే విధంగా ఫీజుల కోసం హాల్ టికెట్లు ఆపకుండా విద్యార్థులకు సహకరించాలని అన్నారు. లేని పక్షంలో కళాశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు తప్పవని ప్రవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాల యజమాన్యాలను హెచ్చరిస్తున్నాం అన్నారు. ఏ ఒక్క విద్యార్తికి హాల్ టికెట్ ఇవ్వకుండా యాజమాన్యం ఇబ్బంది పెడితే 8008000724 నెంబర్‌ను సంప్రదించండి అన్నారు. అలాగే ఇంటర్ పరీక్షలు రాస్తే ప్రతి విద్యార్థికి ఆల్ ద బెస్ట్ చెప్తున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్లు సాయి, రామకృష్ణ, ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు ఎత్తరి రమేష్, సురేష్, హరిప్రసాద్, హుస్సేన్, చందు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# మర్చి 9న జర్నలిస్టుల కుటుంబాలకు రాందేవ్ అస్పత్రిలో ఉచిత వైద్య శిబిరం

**- 5 లోపు పేర్లు నమోదు చేసుకోవాలి**

**- టియుడబ్ల్యు జె జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు**

**కూకట్ పల్లి, మార్చి 03 (ప్రజా జ్యోతి) :**

జర్నలిస్టుల కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం రాందేవ్ రావు ఆస్పత్రి ఆధ్వర్యంలో చేయనున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ నెల 9 న కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని అస్పత్రి ప్రాంగణంలో వైద్య శిబిరం జరుగుతుందన్నారు. నిత్యం ఉరుకుల పరుగుల జీవితంలో వార్త సేకరణల కోసం ఎన్నో ఒత్తిడిలకు గురవుతూ జర్నలిస్టులు అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే అనారోగ్య సమస్యలను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాందేవ్ రావు ఆస్పత్రి యాజమాన్యం జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ఉచితంగా వైద్య పరీక్షలను



నిర్వహించడమే కాకుండా సంబంధిత డాక్టర్లతో పర్యవేక్షణ చేయిం చేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. వైద్య పరీక్షలలో గుండె, కిడ్నీ, లివర్ లకు సంబంధం ఉన్న అన్ని రకాల రక్త పరీక్షలు, ఎముకలకు సంబందించిన పరీక్షలు,షుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్, మహిళలకు అన్ని రకాల గైనిక్ పరీక్షలు, కండ్లు, దంతాల పరీక్షల తో కలిపి సుమారు రూ. 30 వేల ఖర్చుతో కూడిన వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. వైద్య పరీక్షలు చేసుకోదలచినవారు మార్చి 5వ తేదీ లోపు తమ పేరు, కుటుంబ సభ్యుల వివరాలు , పత్రిక పేరు, ఫోన్ నెంబర్ నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన మనవి చేశారు. మర్చి 9 న ఆదివారం ఉదయం 6 గంటల నుంచి వైద్య పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు అందరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# నేర రహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాలు కీలకం

**- బాలానగర్ లో సీసీ కెమెరాలతో నేరాలు తగ్గుతున్నాయి**

**- బాలానగర్ ఏసీపీ హనుమంత రావు**

**బాలానగర్, మార్చి 03 (ప్రజా జ్యోతి) :**

శాంతి భద్రతలను కాపాడుతూ నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్న బాలానగర్ పోలీసుల పనితీరు భేషుగ్గా ఉందని బాలానగర్ ఏసీపీ హనుమంత రావు అన్నారు. సోమవారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రాజు కాలినిలోని ఎలిమ్ ఏం.బి చర్చ్ కమిటీ వారు ఏర్పాటు చేసినా 13 సీసీటీవీ కెమెరాలను సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ రాంనారాయణ్, చర్చ్ కమిటీ సభ్యులతో కలిసి ఏసీపీ హనుమంతా రావు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఏసీపీ హనుమంత రావు మాట్లడుతూ ప్రస్తుతం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో దోపిడీ, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే విధంగా భద్రతా పరమైన చర్యల పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాల పాత్ర కీలకమైందని ఏసీపీ హనుమంత రావు పేర్కొన్నారు. ఈ సందర్భంలో ప్రతి ఇంటి యజమాని సీసీటీవీ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగా భద్రతను మెరుగుపరచు కోవాలని సూచించారు. సీసీటీవీలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధిస్తాయని, వాటి ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ



గుర్తించాలన్నారు. అనంతరం సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అనుమానాస్పద వ్యక్తులు, సంఘవిద్రోహ శక్తులు స్థానికంగా సంచరిస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు అప్ర మత్తంగా ఉండడం ఏంతో అవసరం అన్నారు. కెమెరాలు నేరస్థులపై గట్టి నియంత్రణ సాధించడానికి ముఖ్యమైన సాధనం" అని పేర్కొన్నారు. ఏమైనా అనుమానిత వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు డయల్ 100 లేదా 9490617444 సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జైపాల్, జ్యోతి బాబు, పరంజ్యోతి (సోను), సందీప్, రవి కుమార్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో 9 కిలోల గంజాయి పట్టివేత ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు పరారీలో మరో ఇద్దరు

**చేవెళ్ల మార్చి 03(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల పరిధిలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి తొమ్మిది కిలోల గంజాయిని స్వాధీనం చేసు కున్నారు. స్థానిక సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం ఐదు గంటలకు చేవెళ్ల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శిరీష పెట్రోలింగ్ పార్టీ ముడిమ్యాల నుంచి చేవెళ్ల వెళ్తేటప్పుడు కేసారం గ్రామం అంచున బైపాస్ రోడ్ లో ఉదయం 5 గంటలకు ఒక వ్యాగనార్ కార్ ఒక హోండా యాక్టివా నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. పోలీసులను చూసి నిందితులు కార్లో నుండి తప్పించు కోవడానికి ప్రయత్నించగా పెట్రోలింగ్ పోలీసులు వెంబడించి ఇద్దరు వ్యక్తులను పట్టుకొని వారిని తనిఖీ చేయగా బ్యాక్ ప్యాక్స్ లో గంజాయి దొరికింది. వెంటనే వ్యాగన్ఆర్ హోండా యాక్టీవ్ ను పట్టుకొని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరూ పరారీలో ఉన్నారు. పట్టుకున్న నిందితులు గోబేరు వెంకట చైతన్య అలియాస్ షేక్ రిజ్వాన్ తండ్రి వెంకటకృష్ణరాజు రాజమండ్రి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఇతను చేవెళ్లలో నివాసం ఉంటున్నాడు. ఇతనిపై ముందే మేడ్చల్ పరిధిలో 63/2023 ఎన్డీపీసీ యాక్ట్ సెక్షన్ 20(బి)1(ఏ) కేసు ఉందన్నారు.కూరెళ్ళ సాయి అరుణ్ తండ్రి లేటు బ్రహ్మయ్య వృత్తి క్యాబ్ డ్రైవర్ రంగారెడ్డి జిల్లా ఉప్పల్ ఇందిరమ్మ కాలనీ వాసుడు. ఇతనిపై కూడా క్రిమినల్ కేసు నెంబర్ 268/2021 ఎన్డిపిసి ఆక్ట్ సెక్షన్ 8(సి )20(బి) మొయినాబాద్ పిఎస్ లో ముందే కేసు నమోదైంది వీరి ఇద్దరి దగ్గర నుంచి 9 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే 2 హోండా యాక్టివాలు పదివేల నగదు రెండు వైన్డింగ్ మిషిన్లు రెండు మొబైల్ ఫోన్లు నిందితుల



నుంచి స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు షేక్ అబ్బాస్ సూర్యాపేటకు చెందిన వ్యక్తి అని మరో వ్యక్తి గణేష్ సూర్యాపేట నాగోల్ కు చెందిన వ్యక్తి అని పోలీసులు తెలిపారు. పట్టుబడ్డ నిందితులను విచారించగా హైదరాబాద్ మియాపూర్ కు చెందిన శ్రీకాంత్ యాదవ్ నుంచి గంజాయి తీసుకుంటున్నామని అతనికి అరకు, విశాఖ, సేనా నుంచి గంజాయి సప్లై అవుతుందని వారు తెలిపారని అన్నారు. ప్రొసీజర్ ప్రకారం క్లూస్ టీం మీడియేటర్ల సమక్షంలో 6 కిలోలు 3 కిలోలు మొత్తం 9కిలోల గంజాయి బ్యాగ్ ప్యాక్స్ సీజ్ చేసి పంచనామా అనంతరం పలు సెక్షన్స్ కింద కేసు నమోదు చేశారు. ఇద్దరు నిందితులను రాత్రి సమయం10:00 గంటలకు అరెస్ట్ చేసి ఉదయం ఫిబ్రవరి 3న కోర్టులో హాజరుపరిచారు. పారిపోయిన నిందితుల కోసం వేట కొనసాగుతోంది.

# నూతన సీఐ నందీశ్వర్ రెడ్డికి సన్మానం

**- సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు**



**యాచారం, మార్చి 03 (ప్రజాజ్యోతి):**

బిఆర్ఎస్ నాయకులు సిఐని సన్మానించారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నూతన సీఐ నందీశ్వర్ రెడ్డిని సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు కల్లూరి శివ, బిఆర్ఎస్వై నియోజక వర్గ ఉపాధ్యక్షులు ఖాజా మొహమ్మద్, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి వెంకటేష్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతలకు కృషి చేయడంతో పాటు గంజాయి, డ్రగ్స్ ఇతర అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడే వారి పట్ల పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేలా కఠినంగా వ్యవహరించాలని వారంతా సిఐని కోరారు. నేరాల నియంత్రణ కోసం, నేర రహిత సమాజం కోసం పోలీసు శాఖ నిర్విరామంగా కృషి చేస్తుందని ఇందుకై ప్రజలు, నాయకులు పోలీసులకు సహకరించాలని సిఐ కోరారు.

# కుల గణన సర్వే వైఫల్యానికి ప్రభుత్వానిదే బాధ్యత : తెల్ల హరికృష్ణ

**కూకట్ పల్లి, మార్చి 03 (ప్రజా జ్యోతి) :**



రాష్ట్రంలో చేపట్టిన కులగణన సర్వే వైఫల్యానికి కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యతని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ అన్నారు. గతంలో పాల్గొనని 3.56 లక్షల కుటుంబాల కోసం ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు నిర్వహించిన బీసీ కులగణన సర్వేలో ఎంత మంది పాల్గొన్నారో వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. సోమవారం కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీలోని వారి కార్యాలయం లో నిర్వహించిన సమావేశంలో కొట్టే వేణు, రాహుల్ తేజ, తెల్ల చంద్రశేఖర్, దండే శ్రీకాంత్, కొట్టే మహేష్, వీరు, నర్సింగ్, శ్రీనివాస్తో కలిసి నిర్వహించిన సమావేశంలో ఈ విధంగా చర్చించుకున్నారు. కుల గణన సర్వేపై విస్తృత ప్రచారం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు సర్వే దరఖాస్తు ఫారాలు హోటల్ లో పేపర్ ప్లేట్లుగా, ప్రభుత్వ కార్యాలయంలో చిత్తు కాగితాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజావాణిలో సమస్యలకు సత్వర పరిష్కారం

**- చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ**

**చేవెళ్ల మార్చి 03(ప్రజా జ్యోతి):**



ప్రజావాణిలో సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నాలుగు ప్రజ సమస్యల వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భం గా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని ఉద్దేశంతో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు అందిన వినతులను ఆయా శాఖ అధికారులు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఇంచార్జ్ రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ




శేరిలింగంపల్లి, మార్చ్ 03 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి జోన్వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయంతో పాటు షేర్ లింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్ గూడా ,పటాన్చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 22 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయం లో 3, శేర్లింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 12, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 4 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతి పత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతుల పై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. చందా నగర్ సర్కి కార్యాలయంలో డిసి మోహన్ రెడ్డి ఆయా విభాగాల అధికారులతో ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

## పంటల్లో ఉత్పాదకతను పెంచే మెలకువలు పాటించాలి

- రైతులకు వ్యవసాయ అధికారుల సూచనలు
- రైతుల పొలాలను సందర్శించిన వ్యవసాయ అధికారులు



యాచారం, మార్చి 03 (ప్రజాజ్యోతి):

వ్యవసాయంలో అధునాతన పనిముట్లను ఉపయోగించడం ద్వారా పంటల్లో నాణ్యమైన ఉత్పాదకతను పొందడంలో అవసరమైన మెలకువలు పాటించడంలో వ్యవసాయ అధికారులు రైతులకు సూచనలు చేశారు. జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ అధికారి కె సురేష్, తెలంగాణా రైతు సంక్షేమ కమిషన్ వ్యవసాయ అధికారి శ్రీహరి వెంకట ప్రసాద్, డివిజన్ ఉద్యానవన అధికారిణి నవీణ, మండల వ్యవసాయ అధికారి రవినాథ్ ఇతర అధికారులు సోమవారం మండల పరిధిలోని మొండిగౌరెల్లి, గడ్డమల్లయ్యగుడ, చౌదర్పల్లిలో రైతులు సాగు చేస్తున్న పొలాలని సందర్శించి కూరగాయల పెంపకంలోను వరిసాగులోను ఇతర పంటల్లో రైతుల సమస్యలు తెలుసుకుని సూచనలు చేశారు. పంటల్లో ఉత్పాదకత ను పెంచడానికి అవసరమైన విత్తనాలు, పరికరాలను గురించి రైతులకు వివరించారు. విత్తనాలు, పవర్ వీడర్, బాక్స్ లు, మిని రైన్ స్ప్రింక్లర్స్ వాడడం ద్వారా పంటల్లో నాణ్యమైన ఉత్పాదక శక్తిని పెంపొందించుకోవచ్చని తద్వారా పంటలకు మార్కెటింగ్ లో మెరుగైన అవకాశాలుంటాయని చెప్పారు. సాగు విషయంలో సమస్యలు తలెత్తితే వ్యవసాయ అధికారుల్ని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలతోనే ప్రమాదాల నియంత్రణ సిఐ లిక్కీ కృష్ణంరాజు

- మీరాన్ పేట్ లో ముమ్మరంగా వాహనాల తనిఖీలు
- పలు అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన



యాచారం, మార్చి 03 (ప్రజాజ్యోతి):

వాహనదారులంతా రోడ్డు భద్రత నియమాలు పాటించడం వల్లే తమతోపాటు ఎదుటివారు కూడా సురక్షితంగా ఉంటారని తద్వారా రోడ్డు ప్రమాదాలు నియంత్రించవచ్చని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పిఎస్ సిఐ లిక్కి కృష్ణంరాజు అన్నారు. సోమవారం మీరాన్ పేట్ లో పలు వాహనాలు తనిఖీ అనంతరం పలు అంశాలపై గ్రామంలోని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు. వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. వాహనాలు నడుపు తూ ఫోన్ మాట్లాడవద్దని మద్యం సేవించి వాహనాలు నడ పొద్దన్నారు. వాహాదారులంతా హెల్మెట్లు, సీటు బెల్టు క్రమం తప్పకుండా ధరించాల న్నారు. ప్రధానంగా మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని ఇవ్వడం వల్ల యజమానులతో పాటు మైనర్లపట్ల చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ప్రజలకు ఫైబర్ నేరాల పట్ల, నిషేధిత మాదక ద్రవ్యాల నియంత్రణ పట్ల అవగాహన కల్పించి ప్రజలతో ముచ్చటిం చారు. సైబర్ నేరగాళ్లు ఏదో ఒక ఆశ చూపి మాయ చేసి మభ్యపెడుతు మోసం చేస్తారని ఫైబర్ మోసాలు ప్రజల దృష్టికి వస్తే పోలీసులకు తెలపాలని సూచించారు. మాదకద్రవ్యాల మహమ్మారి ప్రధానంగా నేటి సమాజాన్ని పట్టిపీడిస్తుందని మాదకద్రవ్యాలను నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై తేజం రెడ్డి, పోలీసు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మామిడి సీజన్ లో సమస్యలు లేకుండా చూస్తాం



అబ్దుల్లాపూర్మెట్ మార్చి03 (ప్రజా జ్యోతి)

మామిడి సీజన్ కి సంబంధించి అన్ని విభాగాల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం బాటసింగారం పండ్ల మార్కెట్ లో మామిడి దిగుమతులు వస్తున్న నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం కార్యాలయం ఆవరణలో మామిడి వ్యాపారస్తులు సంబంధిత అన్ని శాఖల అధికారులు మార్కెట్ సిబ్బంది పాలకవర్గం తో కలిసి సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మామిడి వ్యాపారులు సీజన్ లో ఎదుర్కొంటున్న సమస్యలను సలహాలను తెలియచేయడం జరిగింది.వారు తెలియపర్చిన సమస్యలకు అధికారులు పాలకవర్గం సమాధానం ఇచ్చారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద మామిడి దిగుమతులు ఎగుమతులు బాటసింగారం పండ్ల మార్కెట్లో జరుగు తున్నాయని, ఈ సంవత్సరం ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తామని రైతులు వ్యాపారులు అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటామని అన్నారు.కనీస వసతులు కలిపిస్తామని రైతులకు విశ్రాంతి వైద్య సేవలు ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్ వంటి విషయంలో జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. ఎప్పుడు లేని విధంగా ముందస్తు జాగ్రత్తలు చర్యలు చేపడ తామని అన్నారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఒక కుటుంబంలా ఉండి ఎక్కడ సమస్య ఉన్న దగ్గరుండి పరిష్కరిస్తామని అన్నారు.అధిక కమీషన్లు వసూలు చేస్తే మార్కెట్ లైసెన్స్ రద్దు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి,వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ సీఐ గట్టుమల్లు, ఫైర్ స్టేషన్ సీఐ యాదగిరి, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ చారి, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, పాలకవర్గం సభ్యులు బండి మధుసూదన్ రావు, రఘుపతి రెడ్డి, జైపాల్ రెడ్డి, అంజయ్య, లక్ష్మి, నరసింహ, గోవర్ధన్ రెడ్డి, నవరాజ్, గణేశ్ నాయక్, మచ్చెందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం తో పాటు మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కలిసిన ఎక్మాయి ఎస్టీ దంపతులు




బషీరాబాద్ మార్చ్ 3 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామానికి చెందిన ఎస్టి ఎరుకల కులానికి చెందిన జయశ్రీ భర్త శాంతప్ప మాకు కులం పేరుతో దూషించి నా భర్త పైన నాపైన దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సోమవారం రోజు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం అందించడం జరిగింది. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంకు చెందిన జయశ్రీ భర్త శాంతప్ప ఫిబ్రవరి 19 తారీఖు నాడు రాత్రి 8 గంటలకు సమయంలో మా గ్రామంలో శివాజీ మహారాజ్ శోభాయాత్ర జరుగుతుండగా అగ్రకులాలకు చెందిన వ్యక్తులైన సుంకరి రమేష్, మూసిరిప దుశాంత్ రెడ్డి, కర్రే మంజునాథ్, న్యాదిగ్గ మోహన్, ఎరుకల లంజాకొడకా మాతో పాటు శివాజీ మహారాజ్ శోభాయాత్రలో తిరుగుతావురా ఎరుకల లంజాకొడకా అని కులం పేరుతో తిట్టారు. నా భర్త పై దాడి చేశారు ఇట్టి విషయంపై నేను వచ్చి అడగగా ఇప్పుదు నీ సంగతి చెప్పే ఎరుకల లంజా అని బూతు మాటలు తిట్టారు. నాకు కట్టెలతో కొట్టి నెత్తి పగలగొట్టారు నా భర్తను నా ముందే ఎరుకల లంజాకొడకా ఇకనుంచి వెళ్ళిపోరా అంటూ కిందపడేసి కాలుతో వారందరూ తన్నుతున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు వారితో మాకు ప్రాణహాని ఉందని కాబట్టి దయచేసి వారిపై తగు విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకొనుటకు ఆదేశాలు ఇవ్వాలని కోరడమైనది.

# రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే చర్యలు సహించం

- కేంద్రం నుండి రావలసిన నిధులనే రాష్ట్ర అభివృద్ధికి అడుగుతున్నాం
- నిధులు తేవడంలో కిషన్ రెడ్డికి ప్రణాళిక లేదు, అభివృద్ధి చెందడం ఇష్టం లేదు
- బండి సంజయ్ ను తొలగించి బినామీ అధ్యక్షుడిగా కెసిఆర్
- రెండోవ విడత సర్వేలో వివరాలు ఇవ్వని కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు
- కులగణన పై బిఆర్ఎస్ కు మాట్లాడే నైతిక హక్కు ఇక లేదు
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, మార్చి 03 (ప్రజా జ్యోతి):

రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే చర్యలు సహించం అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేంద్రానికి చెల్లించాల్సిన పనులను చెల్లిస్తున్నామని అదేవిధంగా కేంద్రం నుండి రావలసిన నిధులను రాష్ట్ర అభివృద్ధి కొరకు అడుగుతున్నామని, కేంద్రం నుండి నిధులు తేవడంలో రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు విఫలం చెందారని మండిపడ్డారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రానికి నిధులు తేవడంలో నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి రావాల్సిన అంశాలపై కేంద్రానికి ఎప్పటికప్పుడు విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. కేంద్రం హామీలు ఇచ్చినా, నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా, కిషన్ రెడ్డి వల్లే అభివృద్ధి నిధులు రావడం లేదన్నారు. వరంగల్ ఎయిర్ పోర్టు తన వల్లే వచ్చిందని పక్క రాష్ట్ర కేంద్ర మంత్రితో చెప్పించుకున్న ఘనత కిషన్ రెడ్డి ది అన్నారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ కు ఏనాడైనా కిషన్ రెడ్డి ప్రయత్నించారా అని ప్రశ్నించారు. బండి సంజయ్ ను



తొలగించి కేసీఆర్ బినామిగా అధ్యక్షుడు అయ్యాడని ఇప్పుడు కూడా బిఆర్ఎస్‌కు బినామీగా ఉన్నాడన్నారు. మీరు అడ్డుకొనట్లయితే తెలంగాణ కు అభివృద్ధి ప్రాజెక్టులు ఎందుకు రావడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి జరగడం కిషన్ రెడ్డి కి ఇష్టం లేదన్నారు. మేమేమీ కిసాన్ రెడ్డిని బిచ్చం వేయమని అడగడం లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అభివృద్ధికి నిధులు అడుగుతున్నాం అని స్పష్టం చేశారు. తమిళనాడు వంటి రాష్ట్రాలు అభివృద్ధి కోసం కలిసి కట్టుగా పని చేస్తాయన్నారు. కేంద్రం నుంచి నిధులు తేవడంలో కిసాన్ రెడ్డి కి ప్రణాళిక లేదని ఈ రాష్ట్రంలో ఏమైనా అభివృద్ధి చేస్తే చెప్పాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు సహించం అన్నారు. కులగణన పై నేను స్వయంగా కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు లకు ఫారాలు పంపానని అయినా వారు వివరాలు ఇవ్వలేదన్నారు. కులగణన పై బిఆర్ఎస్ కు మాట్లాడే నైతిక హక్కు ఇక లేదన్నారు. కులగణన ను కేంద్రంలో ఆమోదింప చేసే బాధ్యత రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులదే అన్నారు. గుజరాత్ సిఎంగా ఉన్నప్పుడు 70 కులాల్ని ఓబీసీ లుగా గుర్తించినట్లు చెప్పారని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి నిరోధకులుగా రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు ఎందుకు ప్రవర్తిస్తున్నారో చెప్పాలన్నారు. హైదారాబాద్ - రామగుండం రాజీవ్ రహదారి ఎనిమిది వరసల రహదారిగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, ఎండి హసన్, చిత్తారి పద్మ రవీందర్, భూక్య సరోజన, వల్లపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## కౌడి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉద్యోగ విరమణ అభినందన సభ



- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 3

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత పదమూడు సంవత్సరాలు పిడి గా పనచేస్తున్నా వై.వి.రమేష్ కుమార్ ఉద్యోగ విరమణ అభినందన సభ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజయ్యారు.సునీత లక్ష్మారెడ్డి ఉద్యోగ విరమణ పొందిన రమేష్ దంప తులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడతూ విద్యతో పాటు వ్యాయామం ఎంతో అవసరమన్నారు. పిడి రమేష్ విద్యార్థుల విషయంలో ఎంతో బాధ్యత వహించటం సంతోషదాయకమన్నారు అనంతరం ఎంఈవో బాల్ రాజ్, చిలప్ చెడ్ మండలం ఎంఈఓ విఠల్ మాట్లాడుతూ పిడి రమేష్ సేవలు అభినందనీయమని తెలిపారు. రమేష్ శేష జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని అన్నారు ఉపాధ్యాయులందరు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఈటి అసోసియేషన్ మేదక్ జిల్లా అధ్యక్షుడు ఎస్ నాగరాజు, జాయింట్ సేక్రెటరీ అర్ నాగరాజు, కౌడిపల్లి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాజిత్ అలీ,





దిలీప్ సింగ్ ఠాగూర్ ఉపాధ్యాయులు ప్రతాప్ సింగ్, శ్రీధర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు పుండరికం గౌడ్, విద్యా కమిటీ మాజీ చైర్మన్లు జగన్, దుర్గయ్య, మరియు జిల్లా నుండి వచ్చిన ఉపాధ్యాయులు మరియు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సార రామా గౌడ్, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ కుమార్, యువ నాయకులు పోల నవీన్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యెన్కెపల్లి లో ఘనంగా ఈదులమ్మ గుడి వార్షికోత్సవలు

మొయినాబాద్ మార్చ్ 03 (ప్రజా జ్యోతి)



మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో శ్రీ శ్రీ ఈదులమ్మ గుడి వార్షికోత్సవాలు అంగరంగ వైభవం గా సోమవారం జరిగాయి, ఉదయం నుండి 9 గంటల నుండి, అర్చకులతో హెూమం పూజ, అమ్మవారికి అలంకరణ అభిషేకం, అమ్మవారికి మొక్కులు చెల్లించి, భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు, అనంతరం తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు, ఈ పూజా కార్యక్రమంలో ఎలగని సత్యనారాయణ, సంగం వినాయకరావు, ముదిగొండ ప్రభాకర్ యాదవ్, బక్క కృష్ణ, నడికుడ జంగయ్య, గిరి ముదిరాజ్, బక్క సుజాత, కుమ్మరి అమృత, ప్రశాంత్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## కేతిరెడ్డిపల్లిలో వైభవోపేతగంగా మైసమ్మ గుడి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన మరియు బోనాలు



మొయినాబాద్ మార్చ్ 03 (ప్రజా జ్యోతి)

మొయినాబాద్ మండలంలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ శ్రీ మైసమ్మ గుడి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా సోమవారం జరిగింది, ఉదయం నుండి గ్రామంలో ఉన్న గ్రామ ప్రజలు అంతా తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించి , భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, పూజా కార్యక్రమంలో కొట్టం నరసింహ రెడ్డి, దారెడ్డి కృష్ణారెడ్డి, ఆనీమాన్ కృష్ణ, దారెడ్డి నరసింహ రెడ్డి, దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కావలి ప్రవీణ్, ఆవుసుల రాములు, పల్లె శేఖర్, నడిమింటి నరసింహారెడ్డి, గోటికే అజయ్, తదితరులు పాల్గొన్నారు,

## పిల్లల విద్యపై తల్లిదండ్రులు కొంత సమయాన్ని కేటాయిస్తే వారి భవిష్యత్తు ఉజ్వలం:

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి 3




ఈరోజు 129 - సూరారం డివిజన్ షాపూర్ నగర్ రైతు బజార్ వద్ద గల ఎం.జె.గార్డెన్స్ నందు నిర్వహించిన "సాయి లత మోడల్ హై స్కూల్" వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడు తూ పిల్లల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, పిల్లల విద్యాభ్యాసంపై తల్లి దండ్రులు కాస్త సమయాన్ని కేటాయిస్తే వారు ఉన్నత శిఖరాలకు చేరు కుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్య నారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు మధు మోహన్, సాజిద్, తాటి రవి కుమార్, జైపాల్, అంజి గౌడ్, నవీన్, పాఠశాల కరస్పాండెంట్ జె.దయాకర్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులను వెంటనే పరిష్కరించాలి

**- పోలీస్ ప్రజావాణికి 10 వినతులు**
**- అడిషనల్ ఎస్పీ సి.హెచ్.రామేశ్వర్**

**నాగర్ కర్నూల్,మార్చ్ 03 ప్రజా జ్యోతి**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణికి పది వినదులు వచ్చాయని జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్. రామేశ్వరం తెలిపారు. ప్రజావాణి అనంతరం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ అధికారులతో సి. ఎస్.రామేశ్వరరావు మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించదగ్గ వినతులను వెంటనే



పరిష్కరించేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలన్నారు.

## కబ్జా చేసిన పట్టించుకోకుండా అధికారులు చోద్యం

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి జగన్**
**- ఇళ్ల స్థలాల పోరాట కమిటీ ఏర్పాటు**



**యాచారం, మార్చి 03 (ప్రజాజ్యోతి):**

రామోజీ ఫిలిం సిటీ లో పేదలకు కేటాయించిన ఇంటి స్థలాలను ఇచ్చేంతవరకు తమ పోరాటం ఆగదని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పంది జగన్ అన్నారు. ముకునూరులో రామోజీ ఫిలిం సిటీ ఇంటి స్థలాల పోరాట కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 17 ఏళ్లుగా ఇంటి స్థలాల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని ఇంకా ప్రజల ఓపికను పరీక్షించాలనుకుంటే అధికారులకు, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఇంటి స్థలాలను రామోజీ యాజ మాన్యం కబ్జా చేసిన పట్టించుకోకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని, అధికారులు, ప్రభుత్వం రామోజీ యాజమాన్యానికి లొంగిపోయారన్నారు. చర్చల పేరుతో కాలయాపన చేస్తే సహించేది లేదని వెంటనే లబ్ధిదారులకు కేటాయించిన స్థలాలను ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలను ఇవ్వాలని లేనిపక్షంలో త్వరలోనే లబ్ధిదారులకు ఇచ్చిన ఇంటి స్థలాలను సీపీఎం నాయకత్వంలో స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పది మంది సభ్యులతో ఓ.కృష్ణ, పాశం సువర్ణ, ఎన్.సంతోష, సత్తమ్మ, పద్మ, యాదమ్మ, ఇందిరమ్మ, హబీబా, స్వరూప, అండాలు మరికొంత సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు.

## ఏర్పుమళ్ళ లో శ్రీ రేణుక ఎల్లమ్మ వీధి నాటకం



**బొంరాస్ పేట మార్చి 3 ప్రజా జ్యోతి :**

బొంరాస్ పెట్ మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామంలోని కోట మైసమ్మ దేవాలయ సమీపంలో శ్రీరేణుక ఎల్లమ్మ చరిత్ర వీధి నాటక ప్రదర్శన ఆదివారం రాత్రి ప్రారంభమై సోమవారం తెల్లవారుజాము వరకు కొనసాగింది. ఈ సందర్భంగా నాటకోపాధ్యాయుడు గంజిపల్లి పెద్ద రామయ్య మాట్లాడుతూ ఈనెల 8 వరకు రోజు విడిచి రోజు వీధి నాటక ప్రదర్శన ఉంటుందని, మొదటి రోజు ప్రదర్శన విజయవంతంగా పూర్తయిందన్నారు. మొత్తం 32 పాత్రలు, 30 మంది పాత్రధారులు వీధి నాటకంలో ప్రదర్శన చేశారు. హార్మోనియం మిట్టకోడూరు హన్మయ్య పంతులు, తబలా సందారం బాబయ్య, సౌండ్ సిస్టం మధు కృష్ణ డ్రామా కంపెనీ చౌదర్పల్లి రాములు, గ్రామ ప్రజలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 25 ఫిర్యాదులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చ్03:**

నారాయణపేట జిల్లా ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్. డి. ఓ. రాంచందర్, ఎ. ఓ. జయసుధ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


## శ్రీ రేణుక ఎల్లమ్మ గవ్వల దర్శనాలపై ఉచిత శిక్షణ శిబిరం



**హుస్నాబాద్, మార్చి 03 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ పట్టణంలోని కేబీ కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ హైదరాబాద్ వారి సౌజన్యంతో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గవ్వల దర్శనాలపై ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. 15 మందికి 35 రోజుల పాటు గవ్వల దర్శనాలపై ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహించినట్లు గురువు గడ్డం రామస్వామి తెలిపారు. గవ్వల దర్శనాలపై శిక్షణ పొందిన వారికి ఎల్లమ్మ తల్లి పండుగలకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో శిక్షణ కార్య క్రమాన్ని విజయవంతంగా నిర్వహించా మన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం సుధాకర్, ప్రభాకర్, శ్యామ్ సుందర్, గడ్డం పెద్దులు, పిల్లుట్ల పర్శారములు తదితరులు పాల్గొన్నారు.

## బైక-ఆర్ టి సి బస్సు ప్రమాదంలో వ్యక్తి మృతి



**నాగర్ కర్నూల్, మార్చ్ 03 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ నియోజకవర్గం బిజినపల్లి మండల పరిధిలోని వెలుగొండ కాలనీ సమీపంలో సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. లట్టుపల్లి భీముని తండాకు చెందిన జాను (35) అనే వ్యక్తి బిజినపల్లి నుండి స్వగ్రామం భీముని తాండాకు బైకుపై వెళ్తుండగా వెలుగొండ గేటు సమీపంలో శ్రీ శైలం వెళుతున్న ఆర్టీసీ బస్సు బైకును ఢీకొనడం తో జాను అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం కోసం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**జహీరాబాద్, మార్చ్ 03( ప్రజా జ్యోతి న్యూస్ )**



చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయి పల్లి తండా ప్రధాన సెంటర్ లో ఏఎస్ఐ రామ్మోహన్ సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలను ఆపి వారికి బ్రీత్ ఎనైజర్ తో తనిఖీలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోయినా, అనుమతి పత్రాలు లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసు కుంటామని ఏ ఎస్ఐ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి మండల నూతన ఉపాధ్యక్షునిగా బాలకిషన్...

**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చ్ 3**



వెల్దుర్తి మండల భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షునిగా ఆరె గూడెం గ్రామానికి చెందిన కుస్తీ బాలకిషన్ ముదిరాజ్‌ని ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగిందని వెల్దుర్తి మండలం బిజెపి నాయకులు తెలిపారు. మండల అధ్యక్షుడు పడిగే దాసు చేతుల మీదుగా నియామక పత్రాన్ని బాలకిషన్‌కీ అందజేశారు. ఈ సందర్భంగా బాలకిషన్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి శక్తిమేరకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు చెంది. నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ కర్రే. వెంకటేష్, శివ రాములు కోదండ శేఖర్ గౌడ్, మరియు మండల నాయకులు గోనయ్య, యుగేందర్, నాగరాజ్, వెంకటేష్, నర్సింలు పాల్గొన్నారు.